
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 08, మే 2025 16 పేజీలు

## పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై దాడులకు సంపూర్ణ మద్దతు



10లో...

## రికార్డుల ట్యాంపరింగు

### ఆగని అక్రమ రిజిస్ట్రేషన్లు



2 లో..

కొండను తొవ్వారు.. ఎలుకని పట్టారు

- బయట పడితే సస్పెన్షన్, లేకుంటే కాసుల వర్షం
- తహశీల్దార్ కార్యాలయాల్లో కొనసాగుతున్న అక్రమ వసూళ్ల దందా
- క్షేత్ర స్థాయిలో వివాదం అవుతున్న భూ సమస్యలు
- ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బందికే వివరాల సేకరణ బాధ్యతలు
- గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం
- గందరగోళం మధ్య కొనసాగుతున్న అర్జీల విచారణ
- వివాదాలకు సుడిగుండంగా మారుతున్న తహశీల్దార్ కార్యాలయాలు

ప్రభాతవార్త -భువనగిరి

క్షేత్ర స్థాయిలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీకారం చుడుతుంటే యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు తహశీల్దార్ కార్యాలయాల్లో రికార్డుల ట్యాంపరింగ్‌లు, అక్రమ రిజిస్ట్రేషన్ల పర్వం యధేచ్ఛగా కొనసాగుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

## ఎదురు చూపులు ఇంకేన్నాళ్లు

2 లో..

కోట్లల్లో పేరుకుపోతున్న వడ్డీ మాఫీరాయితీ నిధులు


- చెల్లని చెక్కులిచ్చి చేతులు దులుపుకున్న అధికారులు
- బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్న మహిళా సంఘాల సభ్యులు




## అక్రమంగా ధాన్యం తరలిస్తే కఠిన చర్యలు

10లో...

- ఉపాధి కల్పిస్తున్న కోర్సులు
- జూనియర్ కాలేజీల్లో కోర్సులు నిర్వహిస్తున్న ప్రభుత్వం
- కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న లెక్చరర్లు



## వృత్తివిద్య కోర్సులకు ఆదరణ

ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక, ఉపాధి కోర్సులకు ఉన్న ఆదరణ జనరల్ కోర్సులకు లేకుండా పోతుంది. టెక్నాలజీ రోజుకు రోజుకు కొత్త పుంతలు తొక్కుతుంది. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో సాంకేతిక కోర్సులతోపాటు ఉపాధి కోర్సులకు ఆదరణ పెరుగుతుంది. నేటి కంప్యూటర్ యుగంలో జనరల్ కోర్సులు రానురాను మూసివేసే పరిస్థితి రావచ్చని పలువురు విద్యావంతులు మేధావులు అభిప్రాయపడుతున్నారు. టెక్నికల్, ఉపాధి కోర్సులకే మంచి ప్రాధాన్యత లభిస్తుందని కోర్సుల్లో చేరే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. జీవితంలో ఉపయోగపడే కోర్సుల్లో చేరితే భవిష్యత్తు బాగుంటుందని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. అందుకు అనుగుణంగానే పదవ తరగతి పూర్తికాగానే సాంకేతిక , ఉపాధి కోర్సులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.



2 లో..

## భూ సమస్యల పరిష్కారమే భూభారతి లక్ష్యం

నకిరేకల్ .ప్రభాతవార్త .మే0 7

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

16లో...



బుధవారం నకరికల్లు మండలం చందంపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ మండలం నకిరేకల్ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల లో దరఖాస్తులు ఇవ్వాలని ఆమె చెప్పారు.

- మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

16లో...

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి



# వృత్తివిద్య కోర్సులకు ఆదరణ


ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక, ఉపాధి కోర్సులకు ఉన్న ఆదరణ జనరల్ కోర్సులకు లేకుండా పోతుంది. టెక్నాలజీ రోజుకు రోజుకు కొత్త పుంతలు తొక్కుతుంది. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో సాంకేతిక కోర్సులతోపాటు ఉపాధి కోర్సులకు ఆదరణ పెరుగుతుంది. నేటి కంప్యూటర్ యుగంలో జనరల్ కోర్సులు రానురాను మూసివేసే పరిస్థితి రావచ్చని పలువురు విద్యావంతులు మేధావులు అభిప్రాయపడుతున్నారు. టెక్నికల్, ఉపాధి కోర్సులకే మంచి ప్రాధాన్యత లభిస్తుందని కోర్సుల్లో చేరే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. జీవితంలో ఉపయోగపడే కోర్సుల్లో చేరితే భవిష్యత్తు బాగుంటుందని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. అందుకు అనుగుణంగానే పదవ తరగతి పూర్తికాగానే సాంకేతిక , ఉపాధి కోర్సులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా జూనియర్, డిగ్రీ కాలేజీల్లో అమలు చేస్తున్న జనరల్ కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతుండడంతో కొత్త కోర్సులైన సాంకేతిక, ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. నూతన సంస్కరణలకు, విధానాలకు శ్రీకారం చుడుతుంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో జనరల్ కోర్సులకు ఆదరణ తగ్గుతుండగా వృత్తివిద్యా కోర్సులకు మాత్రం ఆదరణ పెరుగుతుంది. దీంతో ప్రభుత్వం కూడా ఒక్కొక్క ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏడు నుంచి 8 వరకు వృత్తివిద్యా కోర్సులను నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు కూడా ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న నేపద్యంలో సదరు కోర్సుల్లో చేరేందుకు ముందుకు వస్తున్నారు. లెక్చరర్లు కూడా విద్యార్థులకు కోర్సుల్లో చేరితే కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. మరోవైపు అవగాహన కల్పిస్తూ విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 కళాశాలలు ఉన్నాయి. మొత్తంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 34 జూనియర్ కాలేజీలు ఉన్నాయి.క్రాప్ ప్రొడక్షన్, డైరీ, ఎం ఎల్ టి, ఎం పి హెచ్ డబ్ల్యు, ఓ ఏ, ఎలక్ట్రికల్ వైరింగ్, ఫిజియోథెరపీ, కంప్యూటర్ సైన్స్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ తదితర కోర్సులు అమలు చేస్తున్నారు. డైరీ టెక్నాలజీ కోర్సు పూర్తి చేస్తే ప్రభుత్వ పశువైద్యశాలతో పాటు మదర్ మిల్క్ డైరీ ,విజయ, హెరిటేజ్ తదితర పరిశ్రమలలో ఉద్యోగ అవకాశం లభిస్తుంది. ప్రైవేటు ప్రాక్టీస్తో స్వయం ఉపాధి పొందవచ్చు. అంతేకాకుండా బిఎస్సి డైరీ బిఎస్సి బిఏ బీకాం చదువుకోవచ్చు. కంప్యూటర్ సైన్స్ కోర్సు చదివితే ప్రోగ్రాం కంప్యూటర్ ఆపరేటర్ డాటా ప్రాసెసింగ్ ప్రాజెక్టు రిపోర్టర్గా ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. అదేవిధంగా కంప్యూటర్ సర్వీసింగ్ సెంటర్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ఉపాధి రంగాల్లో అవకాశాలు పొందవచ్చు. ఫిజియోథెరపీ కోర్సు పూర్తి చేస్తే ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ఉద్యోగాలు వస్తాయి. అంతేకాకుండా ప్రైవేట్ గా ఫిజియోథెరపిస్టు ఆసుపత్రులను ఏర్పాటు చేసుకోవచ్చు. ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సులను పూర్తిచేస్తే జూనియర్ లైన్మెన్ ఎలక్ట్రిసిటీ మెయింటెనెన్స్ ఇంజనీర్స్ సబ్స్టేషన్ ఆపరేటర్స్ మోటార్ వైన్డర్స్ తదితర ఉద్యోగాలు పొందవచ్చు. ప్రైవేటుగా ఎలక్ట్రీషన్ కు సంబంధించి పనులను చేసుకోవచ్చు. మల్టీపర్పస్ హెల్త్ వర్క్ కోర్సు పూర్తి చేస్తే ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో నర్సులుగా పని చేసుకోవచ్చు. అంతేకాకుండా బీఎస్సీ నర్సింగ్ జి ఎన్ ఎం బీఎస్సీ బీకాం తదితర కోర్సులను కూడా చదువుకోవచ్చు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎక్కువ కోర్సులు అమలు చేస్తున్నారు. ప్రైవేటు కాలేజీల్లో అంతగా పూర్తి విద్య కోర్సులు నిర్వహించడం లేదు. ఈ క్రమంలో ఇప్పటినుంచే లెక్చరర్లు పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. వృత్తి విద్యా కోర్సుల ప్రయోజనాలను వివరిస్తూ కోర్సుల్లో చేరాలని కోరుతున్నారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను కూడా చైతన్య పరుస్తున్నారు. గతంలో వృత్తి విద్యా కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ఏ విధంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందారు ఉదాహరణలతో సహా తెలియజేస్తున్నారు. జూన్ 1 నుంచి జూనియర్ కాలేజీలు వేసవి సెలవల అనంతరం పున ప్రారంభం కానున్నందున ఇప్పటినుంచే పది ఉత్తీర్ణులైన విద్యార్థుల వివరాలను సేకరించి ప్రచారానికి సిద్ధమయ్యారు. ఆయా జిల్లాల స్థాయి ఇంటర్ విద్యాశాఖ అధికారులు కూడా ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు జనరల్ తో పాటు వృత్తి విద్యా కోర్సుల్లో కూడా పెద్ద సంఖ్యలో విద్యార్థులు చేరేలా చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కొక్క కోర్సులో 50 సీట్లు కేటాయించారు. అందుకు అనుగుణంగా అడ్మిషన్ లు ఇస్తున్నారు. ఇకముందు కూడా మరిన్ని వృత్తివిద్యా కోర్సులను జూనియర్ కాలేజీల్లో ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వము, ఇంటర్ బోర్డు అధికారులు యోచిస్తున్నారు. ఇది ఇలా ఉండగా డిగ్రీ కాలేజీల్లో కూడా జనరల్ కోర్సులతోపాటు ఉపాధి కోర్సులను ప్రవేశపెడుతున్నారు. కంప్యూటర్స్, సైబర్ క్రైమ్స్, తదితర సాంకేతిక, వృత్తివిద్యా కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 68 వరకు డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. గతంలో 100 వరకు ఉండగా చేరే విద్యార్థుల సంఖ్య తగ్గడంతో కొన్ని కళాశాలలు మూతపడ్డాయి. దీంతో డిగ్రీ కాలేజీల సంఖ్య 68 కి చేరింది. ఇప్పటికీ నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని కారణంగా వార్షిక పరీక్షలు నేటికి నిర్వహించలేదు. అధికారులు వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు కూడా సాంకేతిక ఉపాధి కోర్సుల వైపు మొగ్గు చూపుతున్న నేపద్యంలో డిగ్రీ కాలేజీల్లో కూడా ఉపాధి కోర్సులు ప్రవేశపెట్టే విధంగా ప్రభుత్వము అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# రికార్డుల ట్యాంపరింగులు

ప్రభాతవార్త -భువనగిరి


క్షేత్ర స్థాయిలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీకారం చుడుతుంటే యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు తహశీల్దార్ కార్యాలయాల్లో రికార్డుల ట్యాంపరింగ్‌లు, అక్రమ రిజిస్ట్రేషన్ల పర్వం యధేచ్చగా కొనసాగుతున్నాయన్న ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. ధరణి చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే కొంత మంది సిబ్బంది అందిన కాడికి దండుకుంటూ వివాదాలకు తెరలేపుతున్నారు. లిటిగేషన్లనే కలెక్షన్లుగా మల్చుకుంటూ సర్వే నెంబర్లకు సంబంధం లేని వ్యక్తులకు దర్జాగా పట్టాల మార్పిడి చేస్తూ పాసు పుస్తకాలను జారీ చేస్తున్న సంఘటనలు సైతం యాదాద్రి జిల్లాలోని పలు మండలాల్లో చోటు చేసుకున్న వైనంపై నేరుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్లిన సంఘటనలు లేకపోలేదు. యాదగిరిగుట్ట మండల పరిధిలో ఓ రెవిన్యూ గ్రామంలో తమ ప్రమేయం లేకుండానే తమ భూములను దొడ్డి దారిన అక్రమ పట్టాలు చేసుకున్నారని ఆరోపణలు చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్లితే విచారణ జరపాలంటూ విచారణ అధికారిగా భువనగిరి ఆర్డిఓకు బాధ్యతలు అప్పగించారు. గుండాల మండలంలో చనిపోయిన వ్యక్తిని బతికించినట్లు సృష్టించిన అధికారిపై చర్యలు తీసుకోవాల్సిన జిల్లా ఉన్నతాధికారులు కొండను తొవ్వి ఎలుకని పట్టారన్న చందనంగా అసలు దోషులను వదిలేసి కింది స్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చనిపోయిన వ్యక్తి పేరుమీద ఉన్న భూములను వారసులు బ్రతికి ఉన్నట్లే తప్పుడు రికార్డులు సృష్టించి స్థానిక తహశీల్దార్‌ను బురిడీ కొట్టించి జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించారు. రెవిన్యూ వ్యవస్థకే మచ్చ తెచ్చిన సదరు ఉద్యోగిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వదిలేసిన వైనంపై అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. కాగా గత నెల కొన్ని నెలలుగా గుండాల తహశీల్దార్ కార్యాలయంలో పూర్తి స్థాయిలో విధులు నిర్వహించే తహశీల్దార్ లేకపోవడంతో ఈ మండలంలో రోజు రోజుకు భూ సమస్యలు పేరుకపోతున్నాయే తప్పా పరిష్కార మార్గానికి నోచుకోవడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా రాజాపేట, బొమ్మలరామారం, ఆలేరు, బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి, రామన్నపేట తదితర మండలాల్లో సర్వే నెంబర్లల్లో ఉండాల్సిన విస్తీర్ణం కన్నా అడ్డగోలిగి పెంచేస్తూ భూములకు సంబంధం లేని వ్యక్తుల పేరిట పట్టాల మార్పిడి చేశారన్న ఆరోపణలపై విచారణ జరుపకపోవడం తీరు పట్ల అనేక అరోపణలు గుప్పుమంటున్నాయి. వ్యవసాయ భూములను గుంటలుగా వ్యవసాయేతర భూములుగా మార్చవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ అవేమి పట్టించుకోకుండా కొన్ని మండలాల్లో రెవిన్యూ అధికారులు దర్జాగా రిజిస్ట్రేషన్ల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న మహోన్నత లక్ష్యంతో ధరణి పోర్టర్ స్థానంలో భూ భారతి చట్టానికి పురుడుపోసి రెవిన్యూ సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తుంటే కొంత మంది రెవిన్యూ సిబ్బంది దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న లక్ష్యంతో భూ భారతి పోర్టర్ ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని గ్రీవెన్స్ ఆర్జీలను పెట్టుకున్న లబ్దిదారులను తహశీల్దార్ కార్యాలయానికి పిలిపించుకుని వసూళ్ల పర్వాన్ని యధేచ్చగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. గుండాల, ఆత్మకూర్, ఆలేరు. మోత్కూరు తదితర మండలాల్లో సాగునీటి వనరుల కోసం సేకరించిన భూ సేకరణలో కోల్పోయిన భూములకు రెట్టింపు భూములను ధరణి పోర్టర్ ఆన్‌లైన్ పహనీ నుంచి తొలగింపుకు గురైన భూములను తిరిగి తమ పాసు పుస్తకాల్లో చేర్చాలంటూ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా వారి గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఆర్‌ఎస్‌ఆర్‌లో ఉండాల్సిన విస్తీర్ణం కంటే అదనంగా సెంట్ భూమి ఉన్నా గ్రీవెన్స్‌లో వచ్చిన ఆర్జీలు తిరస్కరణకే గురౌతున్నాయే తప్పా పరిష్కారంకు నోచుకోవడం లేదు. జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో వివాదాస్పదాలు లేకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నా కొంత మంది రెవిన్యూ సిబ్బంది అవేమి తమకు పట్టవన్న చందనంగా వ్యవహారిస్తూ లిటిగేషన్లనే కలెక్షన్లుగా మార్చుకుంటూ జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించేలా నివేధికలను పంపించేందుకు దోహదపడుతున్న వక్రబుద్ధి సిబ్బందిపై కొరడా జలిపిస్తే అనేక అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు. వివాదాలకు సుడి గుండంగా మారిన గుండాల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది పనితీరుపై అనేక ఆరోపణలు రోజు రోజుకు జిల్లా అధికారులకు ఫిర్యాదుల రూపేనా వెళ్తున్నా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడిందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# ఎదురుచూపులు ఇంకెన్నాళ్లు

భువనగిరి మే 7 ప్రభాతవార్త

:చెల్లని చెక్కులు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకోవడంతో మహిళా సంఘాల సభ్యులు వడ్డీ రాయితీ నిధుల కోసం బ్యాంకుల చుట్టూ చెప్పులు అరి గేలా తిరుగుతూనే ఉన్నారు . సాక్షాత్తు రాష్ట్ర స్థాయి మంత్రి చేతుల మీదుగా జూన్ 15 2023న గుండాల మండలంలోని మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ పథకం కింద ఒక కోటి 33 లక్షల 89 వేల విలువ చేసే డమ్మీ చెక్కును చేతుల బెట్టి చేతులు దులుపుతున్నారే తప్ప సంబంధిత మహిళా సంఘాల ఖాతాలో నయా పైసా వడ్డీ రాయితీ నిధుల ను జమ చేసిన పాపాన పోలేదు . ముచ్చటగా మూడేళ్లు గడిచిపోతున్న వడ్డీ రాయితీ నిధుల కోసం సంబంధిత మహిళా సంఘాల సభ్యులు నిత్యం బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కనికరం చూపే నాధుడే కరువయ్యారు. . జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తుంది యేండ్ల తరబడి నుంచి మహిళా సంఘాలకు వడ్డీ రాయితీనిధులకు అతీగతీ లేకుండా పోయింది. గత ఐదేండ్లుగా యాదాద్రి భువనగిరి జిల్లాలోమహిళా సంఘాలకు పావులా వడ్డీ నిధులను జమ చేయడంలో పాలకులు నిరక్ష ్యర్లి చేస్తూవస్తున్నారు. చెల్లని చెక్కులు ఇచ్చి అధికార యంత్రాంగం చేతులు దులుపుకుంటుండడంతోఆర్థిక స్వాలంభనకు పొదుపు సంఘాల మహిళలు దూరం అవుతున్నారు. ఇదిలా ఉండగా నూతనంగా అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్,2024 జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన పావలా వడ్డీ రాయితీ కింద యాదాద్రి భువనగిరి జిల్లాలో 13,477 సమభవాని సంఘాలకు సుమారుగా 10 కోట్ల 60 లక్షల 6వేల,763 రూపాయలను మహిళా సంఘాల ఖాతాలో జమ చేయడంతో కొంత ఊపిరి పీల్చుకున్నారు. 2024 ఏప్రిల్ నుంచి నేటి వరకు మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ నిధులు జమకు నోచుకోకపోవడంతో తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన వడ్డీ రాయితీ నిధులు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 4378 సంఘాలకు మూడు కోట్ల 753,272 ఆలేరు నియోజకవర్గం పరిధిలో 54 68 సంఘాల గాను నాలుగు కోట్ల 62 లక్షల 66,319 రూపాయలు తుంగతుర్తి నియోజకవర్గంలో 603 సంఘాల గాను 39 లక్షల 35వేల 641, మునుగోడు నియోజకవర్గం లో 19 52 సంఘాల గాను ఒక కోటి 62 లక్షల 23వేల,550 నకిరేకల్ నియోజకవర్గంలో 10 76 సంఘాల గాను 8 8 27,981 రూపాయలు మహిళా సంఘాల ఖాతాలో ప్రభుత్వం ఇటీవల జమ చేసింది. గత సంవత్సరం ఏప్రిల్ నుంచి నేటి వరకు మహిళా సంఘాలకు మాయాబైస వడ్డీ రైతు నిధులు బ్యాంకు ఖాతాల్లో జమకు నోచుకోకుండా పోవడంతో నిత్యము బ్యాంకులో చుట్టూ మహిళా సంఘాల సభ్యులు తిరుగుతూనే ఉన్నారు. గత సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి 2025 జనవరి వరకు 12,156 సంఘాలకు సుమారుగా 24.93 కోట్ల నిధులు మహిళా సంఘాలకు పావుల వడ్డీ రాయితీ కింద మహిళా సంఘాల ఖాతాలో జమ చేయాల్సి ఉంది.మహిళలకు ఆర్థిక పరిపుష్టి కల్పించి బలోపేతం చేసేందుకు పాలకులుబ్యాంకు లింకేజీ రుణాల పంపిణీకు శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతోమంచిదైనప్పటికి ఆశించిన స్థాయిలో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగాతీసుకున్న రుణాలు వాయిదాల మీరకుండా బ్యాంకులో రుణాలు చెల్లించినమహిళా సంఘాల ఖాతాలో జమ కావాల్సిన వడ్డీ రాయితీ గత5 ఏళ్లుగా అటకెక్కించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 202021ఆర్థిక సంవత్సరంలో 12,602సంఘాలకురూ.39,25,35,828లు,2021 22 ఆర్థిక సంవత్సరంలో 13,116 సంఘాలకుగానురూ.41,89,35,603లు, 2022 23 ఆర్థిక సంవత్సరంలో 13,138సంఘాలకు గాను రూ.28,81,03,997 బకా యిలు చెల్లించాల్సి ఉంది .యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా పావులా వడ్డీ రాయితీ కింద ప్రభుత్వం నుంచి రూ. 127కోట్ల 49 లక్షల 39వేల960 లు బకాయిల కింద సమభావన సంఘాలసభ్యుల ఖాతాలో జమ చేయాల్సి ఉన్నట్లు అధికారులు గణాం కాలువెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా అప్పటి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీఅభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతులమీదుగా గుండామండల కేంద్రంలో జూన్ 15, 2023న దశాబ్ది ఉత్సవాలనుపురస్కరించుకుని స్థానిక మహిళా సంఘాలకు చెల్లించాల్సిన వడ్డీ రాయితీనిధుల కింద రూ.1,33,89,000 విలువ చేసే డమ్మీ చెక్కును అప్పటిఅధికారులు మంత్రి చేతులమీదుగా హంగు ఆర్భాటాల నడు అందజేశారు. నిధులు లేకుండా తమకు ఈ డమ్మీ చెక్కు ఎందుకు ఇచ్చారని గుండాల మండలం మహిళా సంఘాల సభ్యులుసంబంధిత అధికారులను నిలదీస్తే సరైన సమాధానం చెప్పలేక దాటవేశ ధోరణి అవలంబిస్తున్నారా తప్ప సమస్యకు మాత్రం పరిష్కారం చూపడం లేదనిపలువురు మహిళా సంఘాల సభ్యులు ప్రభాతవార్తతో వాపోతున్నారు.ఇదిలా ఉండగా ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల నుంచినిలిచిపోయిన మహిళా సంఘాల వడ్డీ రాయితీనిధులను జమ చేసే ప్రక్రియకు సుముఖత తెలపడం లేదన్నట్లు తెలుస్తుంది అదే నల్గొండ జిల్లాలోసైతం 200కోట్లకు పై చిలుక విలువ చేసే వడ్డీ రాయితీ నిధులు పేరుకపోయినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనాప్రభుత్వం మహిళా సంఘాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునిఏండ్లతరబడినుంచిపేరుకుపోయిన వడ్డీ రాయితీ నిధులను సమ భావన సంఘాల్లో ఏ మేరకుజమ చేస్తారోవేచి చూడాల్సిందే.



# ప్రజా ప్రవర్తన మార్పుకే పోలీస్ ప్రజా భరోసా

## జిల్లా ఎస్పీ నరసింహా

*మునగాల మే 7 ప్రభాతవార్త*

ప్రజా ప్రవర్తన మార్పికై పోలీస్ ప్రజా భరోసా అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని మునగాల మండల పోలీసుల ఆధ్వర్యంలో నరసింహులగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాల పై ప్రజలకు అవగాహన ఉండాలన్నారు. చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తుల నడవడికలు చట్ట పరిధిలో మార్పు తేవడం కోసం గ్రామాలలో ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగానే పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి నడుచుకోవాలని చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడితే కేసులు నమోదయి జైలుకు వెళ్లాల్సిన



పరిస్థితి వస్తుందని అన్నారు. కుటుంబ పెద్ద జైలు పాలైతే కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని గుర్తు చేశారు. క్షణికావేశంతోను మద్యం మత్తులో ఏవైనా అవాంఛనీయ ఘటనలకు పాల్పడే తత్వాన్ని మార్చుకోవాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని కోరారు. మద్యం మత్తుల వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాల పాడిన పడి మృత్యువాత పడతారని అన్నారు. ఆరుగాలం కష్టపడి సంపాదించిన సొమ్మును అత్యాశకు పోయి ఆన్లైన్ ద్వారా బెట్టింగులకు పాల్పడి లేదా సైబర్ మోసగాళ్ల బారిన పడి ఆర్థిక నష్టాల బారిన పడద్దని కోరారు. గ్రామంలో యువత కష్టపడి చదువుకోవాలని చదివే మంచి మార్గమని అన్నారు, బాగా చదువుకుని గ్రామం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రామానికి మంచి పేరు తేవాలని గుర్తు చేశారు. తొలుత గ్రామస్తులు జిల్లా ఎస్పీ కి కోలాటం ఆటపాటలతో స్వాగతం పలికారు .సామాజిక అంశాల గురించి పోలీసు కళాబృందం వారు నాటక ప్రదర్శనలతో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామం నుండి ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుకుని ఇంటర్మీడియట్ పదో తరగతి పరీక్షలు నందు ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ నరసింహ ఐపిఎస్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మునగాల సర్కిల్స్ ది। రామకృష్ణారెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, ఖీ। ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు, గ్రామ పౌరులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### చోరీ కేసులో ఏడాది జైలు శిక్ష రూ.2 వేల జరిమానా

*కట్టంగూర్, మే 7, ప్రభాతవార్త*

ద్తొంగతనము కేసులో నిందితుడు నకేరెకంటి సైదులు, ఐటీపాముల గ్రామము అను అతడికి ఒక సంవత్సరము జైల్ శిక్ష, రూ. 2వేల జరిమాన విధిస్తూ నకిరేకల్ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ షేక్ ఆరిఫ్ సోమవారం తీర్పు నిచ్చినట్లు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ తెలిపారు. ఈ కోర్టు తీర్పుకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంతేదీ 30 .10 .2024 రోజు ఐటీపాముల గ్రామస్థుడు పులిజాల నరసింహ అను అతడు మరియు అతడి భార్య కూలీ పని గురించి వెల్లుచూ ఇంటికి తాళం వేసి వెళ్ళగా, మధ్యాహ్నం సమయములో ఎవరో గుర్తు తెలియని దొంగలు పులిజాల నరసింహ యొక్క ఇంటి తాళం పగల కొట్టి బీరువాలో ఉన్న సుమారు 4 తులాల బంగారు అభరణములు, ఇంకొన్ని వెండి వస్తువులు దొంగిలించుకొని పోయినారని పులిజాల నరసింహ ఇచ్చిన పిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్, బోడ వెంకటేశ్వర్లు, కేసు నమోదు చేయగా కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్, నేరస్థుడు నకేరెకంటి సైదులు, అను అతడిని పట్టుబడి చేసి ఆతడి వద్దనుండి దొంగిలించిన వస్తువులు స్వాదీన పర్చుకుని రిమాండ్ చేసి, దర్యాప్తు అనంతరం అంతిమ నివేధిక నకేరేకల్ కోర్టు లో ఫైల్ చేసినారు. కేసు విచారణ ఆనంతరము ఈ రోజు నేరస్థుడు అయిన నకేరెకంటి సైదులు అను అతనికి ఒక సంవత్సరము జైల్ శిక్ష, రూ. 2వేల జరిమాన విదించినారు. కేసు విచారణకు యస్.ఐ. మునుగోటి రవీందర్, కోర్టు పిసి, కె. వెంకన్న సహకరించించగా ప్రాసిక్యూషన్ తరపున కె.విజయ ఎపిపిఓ వాదించినారు.

### వెలిమినేడు మాజీ సర్పంచ్ వీరయ్య మృతి

*చిట్యాల రూరల్, మే 07, ప్రభాతవార్త*



:చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ మాజీ సర్పంచ్ అరూరి వీరయ్య (72) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బుధవారం ఆరోగ్యం విషమించడంతో మృతి చెందాడు. ఆయన మృతితో వెలిమినేడు గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వీరయ్య వెలిమినేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా 1995 నుండి 2000 వరకు, 2006 నుండి 2011 వరకు రెండు పర్యాయాలు, 2000 నుండి 2001 వరకు గ్రామ పర్సన్ ఇంచార్జిగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. సీపీఎం మద్దతుతో రెండు పర్యాయాలు సర్పంచ్ గా ఆయన గెలుపొందారు. అంతకుముందు ఆయన ఉపసర్పంచ్, సింగిల్విండో చైర్మన్ గా కూడా పని చేసి ప్రజలకు సేవలందించారు. సీపీఎం రామన్నపేట డివిజన్ కమిటీ సభ్యుడుగా విధులు నిర్వర్తించారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాలలో తనదైన రీతిలో ప్రజా సమస్యలను లేవనెత్తి పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. గత కొన్నేళ్లుగా ఆయన సీపీఎం పార్టీకి, క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఆయన కుమారుడు అరూరి శ్రీశైలం ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడుగా పనిచేస్తున్నారు. వీరయ్యకు భార్య అంజమ్మ పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆయన మృతిపట్ల వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు. గురువారం ఆగ్రామంలోని శ్మశాన వాటికలో వీరయ్య అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

### దగ్ధమైన కొబ్బరి చెట్లు

*నడిగూడెం, మే 7, ప్రభాతవార్త:*



మండలంలోని రామాపురం గ్రామంలో కొందరు రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టగా, గాలి వాటానికి కిలోమీటర్ దూరంలో ఉన్న ,ఏనుగుల వీరాంజనేయులు , బేతం ఎసి రెడ్డి కి,చెందిన మామిడి టేకు, కొబ్బరి, చెట్లు దగ్ధమై తీవ్రంగా నష్టపోయారు. వరి కోయ్యలకు నిప్పులు పెట్టవద్దని చెప్తున్నప్పటికీ రైతులు వినడం లేదనే విమర్శలు మంటలు వ్యాపిస్తూ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పలు రైతులు అంటున్నారు. ఎండవేడిమికి మంటలు విపరీతంగా వ్యాపిస్తూ అగ్ని ప్రమాదాలకు దారితీస్తున్నాయని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిహారానికి , సిఫార్సు ,చేయాలని రైతులు ,రైతు సంఘం నాయకులు కోరారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



*మునగాల మే 7 ప్రభాతవార్త*

మునగాల మండల కేంద్రంలోని శ్రీ కాశి విశ్వేర సహిత శ్రీ గోవిందా మాంబ సమేత శ్రీ మద్య విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వస్థ శ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వాసు నామ వైశాఖ దశమి బుధవారం శ్రీ మధ్య విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332 వ ఆరాధన మహోత్సవం వైభవ పేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు ముత్యాల సత్యనారాయణ చారి మాట్లాడుతూ శ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వాసు నామ వైశాఖ దశమి రోజు వీరబ్రహ్మేంద్ర స్వామి జీవ సమాధి లోకి వెళ్లిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వీరబ్రహ్మేంద్ర స్వామి కి పూజా కార్యక్రమం వైభవంగా జరుపుకుంటామని తెలిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు ఇనుగుర్తి. వీరాచారి, ముత్యాల కృష్ణ, వెంకటేశ్వర్లు, శివ, ఓంకార్, జనార్ధన్, బంగారపు శ్రీనివాస్, ముత్యాల సునీత, సంధ్య, గోవిందమ్మ, సుజాత, మంగమ్మ, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ గృహాలు ఇవ్వాలి

*నడిగూడెం, మే 7, ప్రభాతవార్త:*

అర్హులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని నడిగూడెం గ్రామ శాఖ భారత రాష్ట్ర సమితి కార్యదర్శి మేకల గంగరాజు అన్నారు. గృహాల కేటాయింపులో అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా కేటాయించాలన్నారు. నిరుపేదలు ఇందిరమ్మ గృహాల కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారని నడిగూడెం గ్రామంలో అర్హులను గుర్తించి ఇవ్వాలన్నారు.

## వైభవంగా శ్రీ బీమా లింగేశ్వర స్వామి ఉత్సవాలు


*చిలుకూరు ప్రభాతవార్త*



మండలంలోని పోలేని గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతి నేత శ్రీ బీమా లింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నుండి గణపతి శిఖర కీర్తి ధ్వజ స్థిర ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా ప్రారంభమైనట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు గురువారం ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ గణపతి పూజ కర్మణా పుణ్యహ వాచనం మూలమంత్ర ఆదివాస హోమములు మరియు అన్నదానం మొదలవు కార్యక్రమాలు నిర్వహించనున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు

## మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డిపై ఎస్పీకి రైతు ఫిర్యాదు

*గట్టుప్పల్,7మే,ప్రభాతవార్త:*



సివిల్ తగాదాలో విచారణ లేకుండానే అక్రమంగా తనపై కేసు నమోదు చేశారంటూ మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డిపై చర్యలు తీసుకో వాలని కోరుతూ గట్టుప్పల మండలం అంతంపేటకు చెందిన ఐతరాజు హనుమంతు బుధవారంనాడు ఎస్పీకి రైతు ఫిర్యాదు చేశారు. హనుమంతు మీడియాతో మాట్లాడుతూ తాను సొంత గ్రామంలోని సర్వే నెంబర్ 218లో వారసత్వంగా పొందిన ఒక ఎకరం భూమిలో లెవెలింగ్ పనులు చేశానని చెప్పారు. ఎప్పటినుండో ఆ భూమి తన కబ్జాలో ఉందని, అయితే కొందరు వ్యక్తులు వాటా కోరుతూ వాగ్వాదానికి దిగినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో హైకోర్టును ఆశ్రయించగా, కేసు తీర్పు పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఇటీవల లెవెలింగ్ పనులపై కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎలాంటి ముందస్తు విచారణ లేకుండానే తనపై కేసు నమోదు చేసినట్లు ఆరోపించారు. ఈ విషయమై ఎస్ఐ కృష్ణారెడ్డిని వివరణ కోరగా, అదే భూమి తగాదాలో ఇప్పటికే కేసు ఉన్నందున తాజా ఫిర్యాదు ఆధారంగా మళ్లీ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. గట్టుప్పల మండలం రెవెన్యూ తహసీల్దార్ రాములుకూడాపట్టా భూములపై చర్యలు తీసుకోవడం ఒకవైపు ఉండగా, గట్టుప్పల ప్రభుత్వ భూములలో అక్రమ త్రవ్వక కాంట్రాక్టుదారులకు మద్దతు పలకడం మరోవైపు మండల ప్రజలు ఆగ్రహం చెందడం కొసమెరుపు.

## గోమాత సేవలో ఆర్యవైశ్య నాయకులు విష్ణుమూర్తి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 7*



నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ముఖ్య సలహాదారులు, నార్కట్‌పల్లి బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి గుప్త ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం త్యాగం, దాన శీలత ,సేవా గుణాలకు ప్రతీక అయిన వాసవీ మాత జయంతి సందర్భంగా ముక్కోటి దేవతలకు ప్రతి రూపమైన గోమాతలకు దానా అందించి తన భక్తిని చాటుకున్నారు. మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలోని గోశాలలో, శ్రీ సోమేశ్వర శివజ్ఞానపీఠంలోని గోశాలలో, చిన్ననారాయణపురం గ్రామంలోని ముద్ధ శంభులింగేశ్వర స్వామి ఆలయ అర్చకుల సంరక్షణలో గోమాతలకు దాదాపు 40 కట్టల గడ్డిని అందజేసి వాటి ఆశీస్సులు పొంది అందరికీ ఆదర్శంగా నిలిచారు.

# బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలి



నడిగూడెం, మే 7, ప్రభాతవార్త: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికి అందే విధంగా రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం మండలంలోని వల్లాపురంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్యహించిన జై బాపు, జై బీమ్, జై సంవినాద్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో, భారత రాజ్యాంగ రచన సమయంలో ఊసేలేని బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తగదన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తున్న బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వల్లాపూరం, సిరిపురం, నారాయణపురం, కాగిత రామచంద్రపురం, కరివిరాల, పెరకగూడెం, కేశవాపురం, వేణుగోపాలపురం, బృందావనపురం గ్రామాలలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం పురస్కరించుకొని, పాదయాత్ర నిర్వహించి, భారత రాజ్యాంగాన్ని కాపాడుతామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కె ఆర్ సి పురం పిఎసిఎస్ ఛైర్మన్ గోసుల రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి, దున్నా శ్రీనివాస్, పల్లా వెంకటరెడ్డి, దేవబత్తిని రమేష్ ప్రసాద్, మొక్కా బిక్షపతి, శెట్టి సతీష్, గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, గుజ్జా అంజి, పాతకోట్ల నాగేశ్వరరావు, మీడిదొడ్డి శ్రీను, నాగిరెడ్డి వీరారెడ్డి, వెంకటరెడ్డి, నాగిరెడ్డి లింగారెడ్డి, అలుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి, అలుగుబెల్లి గురువారెడ్డి, బంధారపు మల్లిఖార్జున్, వెంకట రెడ్డి పాలడుగు ప్రసాద్, అర్జున్ రావు, సుబ్బారావు, పేరెల్లి కోటి, అంజి, వేల్పుల సోమయ్య, కొల్లు నరసింహారావు, దాసరి రవి, పుట్టా రమేష్, రేపాల పురుషోత్తం, బొడ్డు గోవర్ధన్, పుట్టా చంద్రయ్య, కంభంపాటి చైతన్య, చిరంజీవి కంభంపాటి శ్రీను, మాతంగి మాధవరావు, అంజయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నలమాద వీరబాబు, వెంకట్ రెడ్డి, నడిగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లపు గోపాల్, ఆయా గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు..





కోదాడ, మే 7, ప్రభాతవార్త: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సిఐ రజిత రెడ్డి లు అన్నారు. బుధ వారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా కోదండ రామస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణ కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతానును రాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని తిరొక్క పూలతో పుష్పాలంకరణ చేసి అందంగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులకు నాగు బండి. వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్ర. వెంకటనారాయణ జ్ఞాపకార్థం వేలాది మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని రూరల్ సీఐ రజిత రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, జ్యోతి, యర్ర భారతమ్మ, యర్ర. శ్రీనివాసరావు, జ్యోతి, చంద్రశేఖర్, అనూష, యర్ర వశిష్ట, గాయత్రి, విదిగ్న చారుహాసిని, పైడిమర్రి సత్తిబాబు, పైడిమర్రి. వెంకటనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు గరిడేపల్లి. లక్ష

# ఎర్ర జెండా పేద ప్రజలకు అండ



మునగాల మే 7 ప్రభాతవార్త ఎర్రజెండా పేద ప్రజలకుఅండని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో జరిగిన మేడే ఉత్సవాలు నిర్వహించారు .బస్టాండ్ సెంటర్లో సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం తో పాటు దున్నేవానికి భూమి వెట్టి చాకిరి రద్దు పనిగంటల తగ్గింపు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని ప్రజలందరికీ స్వేచ్ఛ స్వాతంత్రం సాధించిన ఘన చరిత్ర ఎర్రజెండా దేనని గుర్తు చేశారు. ఎర్రజెండా నాయకత్వం అనేక విజయాలు సాధించారని తెలిపారు. ప్రపంచ మానవాళి విముక్తికి మార్గం చూపిందని తెలిపారు కార్మికులు కష్టజీవులు రైతాంగం మహిళల హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తుందన్నారు. పాలకవర్గాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే విధంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. తొలుత సిపిఎం సీనియర్ నాయకులు దాసరి గురవయ్య ములకలపల్లి సైదులు ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మిట్ట గడుపుల .ముత్యాలు వట్టేపు. సైదులు మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య వెంకటాద్రి స్టాలిన్ రెడ్డి గ్రామ మాజీ ఉపసర్పంచ్ రావులపేట బ్రహ్మం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు చిన్న సైదులు మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ములకలపల్లి ఝాన్సీ, డివైఎఫ్ఐ నాయకులు మామిడి గురుమూర్తి ములకలపల్లి నాగరాజు ఇంటూరి హుస్సేన్ , గడ్డం తిరపయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాలపాటి యల్లమ్మ, నందిగామ రాణి మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల కు చర్యలు తప్పవు :ఎస్సై

మునగాల మే 7 ప్రభాతవార్త మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు చర్యలు తప్పవని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలి పారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికం గా జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 18 సంవత్సరాలు లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల పిల్లలుకు అవగాహన లేక ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. కార్ డ్రైవింగ్ నడిపేవారు తప్పక సీట్ బెల్ట్ ధరించాలని కోరారు. సీట్ బెల్ట్ తో వాహన బెలూన్లు ఓపెన్ కావడంతో ప్రమాదంనుండిబయటపడవచ్చు అన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పక ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినట్ల యితే హెల్మెట్ ధరించినట్లయితే స్వల్ప గా యాలతో బయటపడే అవకాశం ఉందనిపేర్కొ న్నారు. జాతీయ రహదారిపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. లేనిపక్షంలో రహదారిపై నిరక్ష్యంగా వ్యవహరి స్తున్న వారిపై కేసులు నమోదు

## నడిగూడెం ఎంపీడీవోగా హరి సింగ్



నడిగూడెం, మే 7, ప్రభాతవార్త: నడిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా గుగులోత్ హరిసింగ్ బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. నేరేడుచర్ల ఎంపిఓగా పనిచేస్తూ నడిగూడెం ఎంపీడీవో గా బదిలీపై వచ్చారు. ఎంపీడీవో హరిసింగ్ ను ఎంపీవో విజయకుమారి, సూపరిండెంట్ ఇమామ్, కార్యాలయం సిబ్బంది అభినందించారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలుసహకరించాలని కోరారు.




## ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలి



నడిగూడెం, మే 7, ప్రభాతవార్త: పేద విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ వేపురి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలు బ్యానర్ లను ఆవిష్కరించి మాట్లాడారు. మార్చి 2025 ఇంటర్ ఫలితాల్లో నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లాలోనే మొదటి స్థానంలో నిలవడం అభినందనీయ మన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రిన్సిపాల్ , అధ్యాపకులను ఈ సందర్భంగా అభినందించారు. ప్రభుత్వ కళాశాలలో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఇంటర్లో ప్రవేశం పొందాలని కోరారు. మొదటిసారి కళాశాలకు విచ్చేసిన ఛైర్పర్సన్ ను ప్రిన్సిపల్ డి.విజయ నాయక్ అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ నాయక్ అధ్యాపకులు జాన్ పాషా ,శ్రీధర్ ,మహేష్, కృష్ణ, వీరన్న, వెంకటేశ్వరరావు నాగరాజు, ఉపేందర్ ,మదర్ కొల్లు శ్రీనివాస్ , ధనుంజయ రవి వర్మ, మనీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్ కు ఘన సన్మానం

నడిగూడెం, మే 7, ప్రభాత వార్త:



స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి వార్షిక పరీక్షా ఫలితాల్లో అధిక మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన షేక్. నాజ్మీన్ ను , తల్లిదండ్రులను బుధవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జి. కరుణ మాట్లాడుతూ 543 మార్కులు సాధించి మండలంలో టాపర్గా నిలవడం తమ పాఠశాలకు గర్వకారణం అన్నారు. చదువులో మరింత రాణించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. తల్లిదండ్రులు పేదవారైనప్పటికీ తమ కూతురు అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, చదువుకు పేదరికం అడ్డు కాదని నాజ్మీన్ నిరూపించాలని ప్రధానోపాధ్యాయురాలు కరుణ అన్నారు. చదువులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. తల్లిదండ్రులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి, అరుణ, జ్యోతి, హరిత, తిరుమల, సరిత తదితరులు పాల్గొన్నారు.

## బీడు భూములకు కలగనున్న మహర్దశ

నడిగూడెం, మే 7, ప్రభాత వార్త:




మండల పరిధిలోని ఆర్ 9 ఎత్తిపోతల పథక పరిధిలో బీడు భూములతో పాటు కాల్వ చివరి భూములకు మహర్దశ కలగనుంది. రైతుల ఇబ్బందులు త్వరలో తీరనున్నాయి. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పైప్ లైన్ నిర్మాణం నిమిత్తం భూసేకరణ చేపట్టే విధంగా కృషి చేశారు. ఇందుకుగాను ప్రభుత్వము గెజిట్ విడుదల చేసింది. భూ సేకరణ పూర్తిగా వించి పైప్లైన్ నిర్మాణము చేపడితే రామాపురం, ఈకే పేట గ్రామాల రైతుల ఆశలు తీరనున్నాయి. కొంతకాలంగా చివరి భూములకు నీరంధక వరి పైర్లు ఎండిపోయాయి. వందల ఎకరాలు భీళ్ల గా ఉంటున్నాయి. దీంతో రైతులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి విన్నవించారు. స్పందించిన మంత్రి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు.




# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సిపిఎం నాయకుల సన్మానం

రామన్నపేట, మే7 (ప్రభాతవార్తమండలంలోని

సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల విడుదలయ్యిన పదవతరగతి, ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం ఆదర్శనీయమని అన్నారు. రాబోయే ఉన్నత చదువుల్లో మరింత కష్టపడి కన్న తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన సంగిశెట్టి రాజేష్, సిల్వేరు వరుణ్ ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన కునూరు స్పందన, శ్రీమోజు సందీప్ కుమార్లను షాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య,సిపిఎం శాఖ కార్యదర్శిఅంబటి మల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ



బడుగు రమేష్,పాల సంఘం చైర్మన్ బల్గురి ఉపేందర్,కునూరు వెంకటేష్,భారత మృత్యుంజయ,మిర్యాల భాస్కర్, రాపోలు ప్రభాకర్, దోమలపల్లి నర్సింహా,సిల్వేరు రాజు,అక్బర్, వర్కాల నాగరాజు,జెల్ల శ్రీనాదం,కునూరు గణేష్, గుంజె సైదులు, మార్త భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




బీబీనగర్, మే 7 (ప్రభాతవార్త

:బునాది గాని కాలువ పునరుద్ధరణ పనులు అతి త్వరలో ప్రారంభించనున్నట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని మక్తనంతారం ఎర్రకుంట వద్ద బునాదిగాని కాల్వను పునరుద్ధరణ పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు బుధవారం ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో పాటు, రైతులతో కలిసి కాల్వను పరిశీలించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మక్తనంతారం ఎర్రకుంట చెరువు నుండి ప్రారంభమయ్యే బునాదిగాని కాలువ పునరుద్ధరణ పనులకు 269.5 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. త్వరితగతిన పనులు ప్రారంభించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి పంటకు, ప్రతి రైతుకు నీళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాలువ స్థితిగతులను పరిశీలించి చివరి వరకు రైతులకు నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో బునాదిగాని కాలవ ద్వారా 50 క్యూసిక్కుల నీరు మాత్రమే విడుదలయ్యేదని, దానికి ఏడు రెట్లు 350 క్యూసిక్కుల నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రెగ్యులేటర్లు, తూములు, కల్వర్టుల నిర్మాణం, కాలువ వెడల్పు పనులు చేసుకుంటూ చివరి వరకు నీరందించేందుకు పనులు చేయనున్నట్లు తెలిపారు. కాలువ దాదాపు 6.5 మీటర్ల వెడల్పు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా క్రాప్ హాలిడే ఇవ్వకుండా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కాల్వ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు రైతులు సహకరించాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తరువాత కాలువలు పట్టించుకున్న వారు లేరని, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక తిరిగి సాగునీటి కాలువలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బునాదిగాని కాలువ, ధర్మారెడ్డి కాల్వ, పిల్లాయిపల్లి కాలువ పునరుద్ధరణ పనుల కోసం ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 550 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. దశలవారీగా కాల్వ పునరుద్ధరణ పనులు చేసుకుంటూ తొమ్మిది రీచ్ లను పూర్తి చేసుకుంటూ చివరి వరకు నీరు అందించడం కోసం అధికారులతో పనులపై సమీక్షించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయంలో నిధులు ఉన్నప్పటికీ పనులు చేయలేదని అన్నారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకుంటూ కాల్వ పునరుద్ధరణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, ల్యాండ్ ఎక్వ సేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాధ రావు, ఇరిగేషన్ యస్ ఈ వెంకటేశ్వర్లు,ఈఈ పోచ మల్లు, డి ఈ లావణ్య, ఏఈ భగత్, ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రేఖా బాబు రావు, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సంధి గారి బసవయ్య, నాయకులు బండారు ఆగమయ్య గౌడ్, దండెం ప్రభాకర్, కవాడపు శివారెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, కడెం రాజేష్ బాబు, కిలేందర్, ఐలయ్య, బాల్ నరసింహ, సోమశివ, శ్రీధర్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, అప్రోచ్ అలీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ తో చరిత్ర సృష్టించిన భారత్

బీబీనగర్, మే 7 (ప్రభాతవార్త:

ఆపరేషన్ సిందూర్ తో భారత ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి తరుణ్ రెడ్డి అన్నారు. భారత సైనిక్ ఉగ్రవాద శిబిరాలపై నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో మండల కేంద్రంలో బుధవారం బీజేవైఎం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. భారత సైనికులకు జేజేలు పలుకుతూ పట్టణ కేంద్రంలో పటాకులు పేల్చే ఆనందోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి తరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదుల నిర్మూలననే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో మన సైన్యం లక్ష్యాన్ని ఛేదించారని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాల్ని పణంగా పెట్టి శత్రువుల శిబిరాలను ధ్వంసం చేసి, మన సైనికుల సత్తా ఏంటో చాటి చెప్పారని వారికి సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్ కుమార్, నాయకులు డి శ్రీధర్, మాజీ ఎంపిటిసి దాసమోని వెంకటేష్, కడెం పాండురంగం, సుదర్శన్, గణేష్, చేవగోని విజయ్, బాలు నాయక్, రవి, విశ్వనాథం గౌడ్, శ్యామ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి జరిగే ధర్నాలో పాల్గొనాలి

అడ్డగూడూరు, మే 07 (ప్రభాత వార్త:



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) ఆధ్వర్యంలో ఈనెల 16,17 తేదీల్లో వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని యాదాద్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమానికి వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలో ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వికలాంగులందరికీ అంతోద్య ఆహార భద్రత కార్డు అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ నాయకులు పనుమటి సైదులు, కంబాల బన్ని, గజ్జెలి యాదగిరి, కడెం నాగయ్య, బాలెంల బాబు, బుర్రు అనిల్ కుమార్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నాగారం మే 07 (ప్రభాతవార్తనాగారం

మండల పరిధిలో ని వర్దమానుకోట గ్రామానికి చెందిన గంట లింగయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 60 వేల రూపాయల చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలమకంటి సోమయ్య బండ గొర్ల జనార్దన్ బోయిని లింగమల్లు కమ్మంపాటి శేఖర్ పేరాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసులు అందించిన గ్రామపంచాయతీ వర్కర్స్

రామన్నపేట, మే7 (ప్రభాతవార్త



తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండలప్రధాన కార్యదర్శి నకరేకంటి రాము ఆధ్వర్యంలో బుధవారంరామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి ఖదీర్ కు దేశవ్యాప్త సమ్మె సందర్భంగా సమ్మె నోటీస్ను అందించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు అందరిని పర్మనెంట్ చేయాలని,కరోబార్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.51 వ జీవో రద్దు చేసి 60వ జీ.వో ప్రకారంగా వేతనాలు ఇవ్వాలని అన్ని రంగాల నుండి దేశవ్యాప్తంగా సమ్మె మే 20 విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోబొడ్డు రమేష్ కాడె యాదమ్మ, గాదె యాదయ్య ,మొలకలపల్లి జయమ్మ, నకరికంటి వసంత ,గాదె భారతమ్మ ,నకరికంటి ప్రమీల, గాదె మంగమ్మ ,నకరికంటి ప్రమీల ,గాదె మంగమ్మ ,జోగు లక్ష్మి ,గాదె నరసింహ ,మేడి పృథ్వి తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ అండ

అడ్డగూడూరు, మే 08 (ప్రభాత వార్త:

మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన మందుల విజయ గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆమె బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ ద్వారా మంజూరైన రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును చౌళ్లరామారంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ముందుగా బీఆర్ఎస్ యువజన విభాగ నాయకులు కొండబోయిన అంజి యాదవ్ పెళ్లి ప్రధాన వేడుకకు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, నాయకులు ధర్మేందర్ రెడ్డి, మహేంద్రనాథ్, వెంకటేశ్వర్లు, సత్యంగౌడ్, లక్ష్మీనరసింహారెడ్డి, రమేష్ గౌడ్, రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నర్సిరెడ్డి, నరేష్ గౌడ్, కిరణ్, భాస్కర్ రెడ్డి, బాబూమహజన్, జగన్, యాదగిరి, దావీదు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు



**చింతపల్లి,7మే,ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను తమ ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఇండ్లు నిర్మించడంతో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కూడా పూర్తి కానప్పటికీ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దశలవారిగా ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే ధ్యేయంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మాత్రమే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్న విషయాన్ని గుర్తించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలోనే పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యంపంపిణి, రూ. 2లక్షల మేర రుణమాఫీ, గ్రామీణప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, తదితర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. గత పదిఏండ్ల కాలంలో రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు. పది సంవత్సరాల పరిపాలనకాలంలో ఒక్క రేషన్ కార్డుకూడా పంపిణీ చేయలేదన్న విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకుంటే మంచిదని అన్నారు. తమ ప్రభుత్వం అర్హులైన పేదవారికే ఇండ్లను మంజూరు చేసిందని, మిగిలినవారికి దశలవారిగా ఇండ్ల మంజూరు జరుగుతుందని తెలిపారు. గతంలో ఎందుకు ఇవ్వలేకపోయామని బిఆర్ఎస్ నాయకులు తమ మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే బాగుంటుందని ఆయన ఎద్దేవా చేశారు. పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని పరిపాలించి, రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులుకు ప్రశ్నంచే నైతిక హక్కు లేదన్న విషయాని గుర్తించడం మంచిదని ఆయన సూచించారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించాలని ధర్నా

**చింతపల్లి,7మే,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో స్థానేఇక ఎంపిడివో తన ఇష్టానుసారంగా వ్యవహరించి అధికారపార్టీ కార్యకర్తలకు ఇండ్లు మంజూరు చేశారని ఆరోపిస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించి ఎంపిడివో సుజాతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో 45 ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేయగా, లబ్ధిదారుల ఎంపికలో స్థానిక ఎంపిడివో, పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి అనర్హులను అర్హులుగా చేర్చారని ఆరోపించారు. ఎంపిక చేసిన లబ్దిదారుల్లో సుమారు 25మంది వరకు అనర్హులే ఉన్నారని అరోపించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా, అధికార పార్టీ నాయకులకు అధికారులు వత్తాసు పలికి వారికకి సానుకూల పేర్లను నమోదు చేశారన్నారు. గ్రామంలో అర్హులకు కాకుండా అనర్హులను జాబితాలో చేర్చడంతో ఇండ్లులేని అర్హుఉలైన నిరుపేదలు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇట్టి విషయంపై ఎంపిడివోను వివరణ కోరగా, నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి గ్రామంలో ఇండ్లులేని నిరుపేదలను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లంకి చంద్రశేఖర్, వందనపు ఆంజనేయులు, నల్ల శంకర్, ఎండి ఖాలేద్, ఎర్ర వెంకటయ్య, మాసాని పెద్దయ్య, ఉప్పల యాదయ్య, అజార్, ఫయాజ్, ధనరాజ్, సిద్ధ శ్యామ్, ఊరె భాస్కర్, పాల్గొన్నారు.

## చింతపల్లిలో పట్టపగలే చోరీ

**చింతపల్లి,7మే,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు. తాళాలు వేసి ఉన్న రెండు ఇండ్లలో చోరీకి పాల్పడి నగదుతోపాటు బంగారు ఆభరణాలను దోచుకెళ్లిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కుక్కుడాల వెంకన్న దంపతులు ఇంటికి తాళం వేసి పనికి వెళ్లారు. మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలను పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి, ఇంట్లో ఉన్న బీరువా తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలతోపాటు కొంత నగదును దోచుకెళ్లినట్లు తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో వెంకన్న అత్త భారతమ్మ ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టి ఉండటంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇంట్లో చోరీ జరిగిందని గమనించి పోలీసులకు సమాచారం అందించ డంతో సంఘటనా స్థలానికి నాంపల్లి సిఐ రాజు, చింతపల్లి ఎస్ఐ యాదయ్యలు చేరుకుని వివరాలు సేకరించారు. సంఘటన స్థలాన్ని



క్లూస్‌టీం పరిశీలించి వివరాలు సేకరించింది. వెంకన్న ఇంటిపక్కనే ఉన్న పాల్వాయి నిరంజన్ ఇంట్లో కూడా తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి, బీరువాలో వెతకగా ఏమీ లభ్యం కాకపోవవడంతో వెనుదిరిగినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## టాపర్లుగా వెల్మన్నె జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు


**గట్టుప్పల్,7మే,ప్రభాతవార్త:**



వెల్మకన్నె గ్రామంలో ఉన్న జెడ్పీ హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు పది ఫలితాల్లో కందాల సుధ 531మార్కులు, భీమనపల్లి గౌతమి 508 మార్కులు సాధించి స్కూల్ టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఘనంగా సత్కరించారు. వారి అసాధారణ ప్రతిభతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు గర్వంగా భావిస్తున్నామన్నారు. పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ బాలికలు తమ కృషితో గ్రామ పేరు ప్రఖ్యాతి పొందేలా చేశారని అన్నారు. తల్తిదండ్రుల బాధ్యత, ఉపాధ్యాయల అంకితభావం, విద్యార్థుల పట్టుదల కలిసిన ఫలితమే ఇది అని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారికి ప్రోత్సాహన్ని అందించిన ఉపాధ్యాయుల కృషిని సైతం కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుభాష్, హైస్కూల్ చైర్మన్ భీమనపల్లి పారిజాత, మాజీ చైర్మన్ భీమనపల్లి రమేష్, మాజీ ఎంపిటిసి కంపే దుర్గయ్య, టేకుమట్ల శ్రీరాములు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు

**కొండమల్లేపల్లి,7మే,ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి పట్టనంలో మల్లెల గట్టుపై గల శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్‌పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిపారు. స్వామివారికి న ం ్ర వ బ ా త ే స వ , గ ణ వ తి పూజ, పుణ్యాహవచనం, మూలమంత్ర యజ్ఞ, ం, పూర్ణాహుతి మహోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీటిసి సలహాదారులు పసునూరి యుగేందర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం కమిటీవారిచే అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కర్నెకంటిజంగాచారి మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి కాలజ్ఞానంప్రకారం కలియుగం నడుస్తుందని, వారు కాలజ్ఞానంలో చెప్పిన విదంగా భవిష్యత్తులో యాధావిధిగా అదే జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసునూరి నరేందర్‌చారి, మల్లోజు వీరాచారి, మోర కిరణ్‌చారి, భాస్కర్‌చారి, మల్లోజు వెంకటాచారి, పోలోజు శివచారి, నారోజు సైదాచారి, నాగచారి, మినాచారి, కర్నెకంటి రజినికాంత్, గుంటోజు సత్తయ్య, విష్ణుమూర్తి, పాల్గొన్నారు.




## ధాన్యం రవాణాకు సరిపడా లారీలను పంపాలి



**మునుగోడు మే 07 ప్రభాత వార్త**

గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యాన్ని రవాణా చేయడానికి సరిపడా లారీలను వెంటనే పంపించాలని చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ అధికారులను కోరారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ లారీ సప్లై కాంట్రాక్టును తీసుకున్న కాంట్రాక్టర్ నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నందునే లారీల కొరత ఏర్పడిందని ఆరోపించారు. ఈ పరిస్థితి వల్ల రైతులు తమ ధాన్యం రవాణా కోసం రోజుల తరబడి కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందన్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని సరిపడా లారీలను అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, డైరెక్టర్లు మాధవన్, రాజేష్ గౌడ్, పాపయ్యలు పాల్గొన్నారు.

## వీరయ్యకు నాయకుల ఘన నివాళి

**చిట్యాల రూరల్, మే 07, ప్రభాతవార్త**



: వెలిమినేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అరూరి వీరయ్య (72) అనారోగ్యంతో బుధవారం మృతి చెందడం పట్ల నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, సీపీఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, చెరుకు సుధాకర్ గౌడ్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, వెలిమినేడు 2 ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, రామన్నపేట మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, అరూరి శ్రీనివాస్, అంబటి సురేందర్ రెడ్డి, ఊడుగు వెంకటేశం, ఉరుమడ్ల మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరి గౌడ్, శ్రీఆంజనేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బొంతల రామకృష్ణారెడ్డి, రైబస మండల అధ్యక్షుడు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు నాతి శ్రీను, ఏనుగు ఇంద్రసేనారెడ్డి, ఉయ్యాల నాగరాజు, లక్ష ్మయ్య, రాకేష్ గౌడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే వారు ఆగ్రామంలోని వీరయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పర్యాయాలు గ్రామ సర్పంచ్, ఒక్కో పర్యాయం సింగిల్విండో చైర్మన్, ఉపసర్పంచ్ గా, సీపీఎం రామన్నపేట డివిజన్ కమిటీ సభ్యుడిగా పని చేసి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని గుర్తుచేశారు. వీరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రభుత్వ భూమిలో అనుమతిలేని నిర్మాణాలు నిలిపివేయాలి

**మర్రిగూడ,7మే,ప్రభాతవార్త:**



మేటిచందాపురం గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 112లో అక్రమంగా నిర్మించబడుతున్న నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని తహసీల్దార్ బి. శ్రీనివాసులు బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్ఐ జహీరుద్దీన్, సర్వేయర్ స్వప్న చేరుకుని బుధవారం స్థలాన్ని పరిశీలించి, నివేదికను తహసీల్దార్‌కు సమర్పించారు. దీంతో విచారణ జరిపేంతవరకు అక్కడ చేపట్టిన నిర్మాణాలను బోర్వెల్, కరెంటు వంటి కార్యక్రమాలను తక్షణం నిలుపుదల చేయాలని సంబంధిత వ్యక్తులకు ఆదేశాలు జారీ చేసినట్లు స్థానిక తహసీల్దార్ తెలిపారు.

# పైలట్ ప్రాజెక్టు కింద నకిరేకల్ మండలం ఎంపిక

## రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రభాత వార్త నకిరేకల్ మే 7





రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంలో సాదా బైనమా, పిఓటి వంటి సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు, భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రాష్ట్రప్రభుత్వం పైలెట్ మండలం నకిరేకల్ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల లో దరఖాస్తులు ఇవ్వాలని ఆమె చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం గత నె భూ భారతి చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో అవగాహన సదస్సులను నిర్వహించిన విషయం తెలిసిందే. భూముల సమస్యలపై గతంలో నిర్వహించిన 4 పైలెట్ మండలాలు మినహాయించి ప్రస్తుతం 28 జిల్లాలలో ఒక పైలెట్ మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ఆదేశించడం జరిగింది, ఇందులో భాగంగా ఈ నెల 5 నుండి తిరిగి జిల్లాకు ఒక పైలట్ మండలంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి అక్కడి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నది, నల్గొండ జిల్లాకు సంబంధించి నకిరేకల్ మండలాన్ని పైలట్ మండలంగా తీసుకోగా, ఈ నెల 5 నుండి ఆ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతున్నది, బుధవారం నకిరేకల్ మండలం చందనపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు, ముందుగా మండల తహసిల్దార్ జమీర్ మాట్లాడుతూ గ్రామంలో అప్పటివరకు 46 దరఖాస్తులు వచ్చాయని చెప్పగా, ఎలాంటి కేసులు వచ్చాయని జిల్లా కలెక్టర్ అడిగారు పిఓటి ,సాదా బైనామ కు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు, అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత అసైన్మెంట్ భూములకు ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని, అయితే అసైన్మెంట్ భూములను అమ్మడం కొనడం చేయకూడదని, 2017 కు ముందు ఏదైనా లావాదేవీలు జరిగినట్లయితే అలాంటి వాటికి దరఖాస్తులు సమర్పిస్తే పరిశీలించడం జరుగుతుందని, రైతు తప్పనిసరిగా మొఖా మీద ఉండి సరైన ఆధారాలు ఉండాలని తెలిపారు. 2017 తర్వాత ఏవైనా లావాదేవీలు జరిగినట్లు ఉంటే అలాంటి వాటిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయదని స్పష్టం చేశారు, సాదా బైనమాకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు ఉండడంవల్ల అలాంటి వాటిని పరిష్కరించేందుకు సమయం పడుతుందని చెప్పారు, ఇలాంటి వాటికి కూడా భూభారతిలో పరిష్కరించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని, ఆర్డీవో కార్యాలయంలో వీటిని రెగ్యులరైజ్ చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు, గ్రామంలో 75 సర్వే నెంబర్లో ఆదనపు భూమి విషయాన్ని, గతంలో అసైన్మెంట్ ఇచ్చిన భూములు ఇతరుల పేర్లపై ఉన్న విషయాలను గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు, వీటికి సంబంధించి పూర్తి వివరాలను ఆధారాలతో సహా పరిశీలించిన తర్వాత సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు, సర్వేయర్ల కొరత కారణంగా భూములకు సంబంధించి సర్వే విషయంలో అనేక వివాదాలు ఉన్నాయని, ప్రభుత్వం లైసెన్స్ సర్వేలను ఇస్తున్నందున సర్వే సమస్యలు తీరిపోతాయని కలెక్టర్ తెలిపారు, నకిరేకల్ మండలాన్ని పైలట్ కింద తీసుకొని భూ భారతిలో సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతున్నదని, అందువల్ల సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె రైతులతో కోరారు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మార్ షేక్ జమీరుద్దీన్ డిప్యూటీ ఎమ్మార్వో యశ్వంత్, ఎస్సై లచ్చిరెడ్డి , నాయకులు, రైతులు తదితరులు రెవెన్యూ సదస్సులకు హాజరయ్యారు.




## టిడిపి నకిరేకల్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం.



ప్రభాతవార్త నకిరేకల్ మే 7

నకిరేకల్ లోని వినాయక పంక్షన్ హాల్ యందు జరిగిన, ఈకార్యక్రమంలో నకిరేకల్ నియోజ కవర్గం లోని అన్ని మండలాల హడ్ హక్ కమిటీల ఏర్పాటు చేసుకోవడం జరిగింది, ఈ హడ్ హక్ కమిటీలు గ్రామ కమిటీలు చేసుకోవాలి ఆ తరువాత అన్ని మండలాల ఫుల్ కమిటీలు ఆతరువాత నియోజకవర్గ కమిటీ అనుబంధం సంగాల కమిటీలు ఉండును, తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి యాతాకుల అంజయ్యఅధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ కుందారపు క్రృష్ణా చారి ఎన్నికల పరిశీలకుడు పులుసు శేఖర్, పార్లమెంటు కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్నాకల శ్రీదర్ రెడ్డి, అదికార ప్రతినిధి నక్కారాంభనేష్ ముదిరాజ్ , మాజి కార్యదర్శి లింగాల యాదయ్య రాష్ట్ర యస్సీ సేల్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు , బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దొమ్మాటి సైదులు , నకిరేకల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ,అంతటి రాములు గౌడ్ , నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బందారపు శివరాం ప్రసాద్, నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కొంపెల్లి అశోక్ రామన్న పేట మండల నాయకులు ఫజల్ మండల మాజి ప్రధాన కార్యదర్శి చింతా రాజు, పార్లమెంట్ యస్సీ సేల్ నాయకులు చింతా లక్ష్మన్, పోషబోయిన మల్లేష్ ,ప్రభాకర్, వాలుగొండ చిరంజీవి , చెందే సైదులు , అంజయ్య , తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి




చిట్యాల, మే 7, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ డిమాండ్ చేశారు. దేశగాని బాలరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరల పైన నియంత్రణ లేకపోవడంతో బ్లాక్ మార్కెట్ వ్యాపారస్తులు విచ్చలవిడిగా ధరలు పెంచుతూ ప్రజలపైన అధిక రేట్లు మోపడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్ గుండాల సత్తయ్య, దండిగా నరసింహ, బాల్ రెడ్డి, కే రామలింగయ్య , దేవేందర్ తదితరులు ఉన్నారు.

## నకిరేకల్ లో శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు



నకిరేకల్ . ప్రభాతవార్త .మే 07

శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు వాసవి మాత దేవాలయ ట్రస్టు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత తో పాటు శ్రీ గణపతి శ్రీ నగేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు సామూహిక అభిషేకాలు చేశారు వైశ్య భవన్‌లో అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయ ట్రస్ట్ సభ్యులు బ్రహ్మదేవర లక్ష్మయ్య బ్రహ్మదేవర పద్మ, మండల పట్టణ యువజన మహిళా విభాగం అధ్యక్షులు గజ్జల రామకృష్ణ వీరవెల్లి రఘునాథ్ కందగట్ల సంతోష్ రేపాల కళ్యాణి ,వీర్లపాటి నరసింహారావుతోపాటు ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## మేడే జెండా ఆవిష్కరణ



నకిరేకల్. ప్రభాతవార్త .మే 0 7

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వివిధ కార్మిక సంఘాలతో కలిసి తీళిగిగి మేడే జెండాను ఆవిష్కరించి కార్మికుల నిర్దేశించి బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత సిలివేరు ప్రభాకర్ మాట్లాడడం జరిగింది. మేడే కార్మిక అమరవీరుల స్ఫూర్తితో కార్మికులంతా పోరాటాలకు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. పోరాడి సాధించుకున్న భవనిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 29 కు కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి కార్మికులను వీధిలో పాలు చేసి బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు దోపిడీకి బార్ల తెరిచి మళ్లీ 18 గంటల పని విధానాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని దీని తిప్పి కొట్టడానికి యావత్ కార్మిక లోకం సిద్ధమై మే నెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి, కార్మికులను క్రమబద్ధీకరించాలని, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సమ్మె హక్కును హరించి వేసే చట్టాలను ఉపసంహరించుకోవాలని అందుకోసం కార్మిక లోకం పెద్ద ఎత్తున ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు వనం చంద్రరావు, మాజీ ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, సీనియర్ ఎంపిటిసి గోనె నరసింహరావు, ఆలకుంట్ల యాదగిరి, డేగటి కృష్ణయ్య, చింతమల్ల శీను, తండు సత్తయ్య, ఆలకుంట్ల శంకర్, పగడాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వీరయ్య, గ్రామపంచాయతీ కార్మికులు జిల్లా వెంకటయ్య, నల్ల వెంకటమ్మ, రాచూరి శ్రీను, రాచూరి రవి, చేగోని నాగరాజు, డిగోజు విశ్వనాథం, పుట్ట సైదులు, పుట్ట జానకమ్మ పాల్గొన్నారు.


## మానవత్వం చాటుకున్న కడపర్తి గ్రామ యువకులు



. ప్రభాతవార్త నకిరేకల్ మే 7

నకిరేకల్ మండలం కడపర్తి గ్రామ యువకులు మానవత్వం చాటుకున్నారు, సోమవారం రాత్రి గాలి దుమారంతో నకిరేకల్ మండలం నెలిబండ గ్రామం వెళ్లే దారిలో చెట్లు విరిగిపడ్డాయి, అటుగా వెళ్లే ప్రయాణికులు త్రీవ ఇబ్బందులు పడ్డారు, కడపర్తి గ్రామ యువకులు నడిరోడ్డుపై ఉన్న చెట్లను తొలగించి బాటసారులకు ఇబ్బంది లేకుండా చేశారు, గ్రామ ప్రజలు యువకులను పలువురు ధన్యవాదములు హర్ష వ్యక్తం తెలియజేశారు.

## వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం మహోత్సవం



ప్రభాతవార్త నకరేకల్ మే 7

నకిరేకల్లో నిర్వహించిన శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది, ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్వామివారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు, పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, లింగాల వెంకన్న, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, మంగళపల్లి రాజు, కందాల సత్తిరెడ్డి, బ్రహ్మాచారి, గాజుల శ్రీనివాస్,

## తాలు, తరుగు తీయకుండానే ధాన్యాన్ని మిల్లులకు పంపిస్తుండటం పట్ల ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ కి షోకాజ్ నోటెస్ జారీ

*శాలిగౌరారం (నల్గొండ ప్రతినిధి) ప్రభాతవార్త మే0 7*

బుధవారం ఆమె నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, రామగిరి శివారు లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఎప్పటినుండి నడుస్తున్నదని ? ఎన్ని రైస్ మిల్లులకు ధాన్యం వెళుతున్నదని? ధాన్యాన్ని తరలించేందుకు లారీలు ఎప్పుడు వచ్చాయని ?వివరాలు అడగగా? గత నెల 9 నుండి నిర్వహిస్తున్నామని, 4 రైస్ మిల్లులకు ధాన్యం వెళుర్వున్నదని నిర్వాహకులు చెప్పారు. గత రెండు రోజుల నుండి లారీలు రాలేదని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, ప్రతిరోజు రెండు లారీలు కేంద్రానికి వచ్చేలా చూస్తామని తెలిపారు. ఇంకా ఎన్ని రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ నిర్వహించాలని వివరాలు కనుక్కని వారం రోజుల్లో పూర్తిస్థాయిలో ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి పంపించాలని ఆదేశించారు. అనంతరం ఆమె మిల్లులకు పంపించేందుకు సిద్ధంగా ఉన్న దాన్యం బస్తాలను తనిఖీ చేయగా ,,ఆ బస్తాలలో తాలు, తరుగు ఉండడంపై సెంటర్ నిర్వాహకులపై అగ్ర వ్యక్తం చేశారు.తాలు, తరుగు తీయకుండా పంపిస్తే మిల్లుల వద్ద ధాన్యం తిరస్కరించడం జరుగుతుందని,



అలా ఎందుకు పంపిస్తున్నారని? సెంటర్ ఇన్చార్జి పై ఆగ్రాహం వ్యక్తం చేయడమే కాక షో కాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలులో నిరక్ష ్యల్లి వహించినందుకు గాను అవసరమైతే వచ్చే సంవత్సరం కేంద్రం బాధ్యతలను వేరొకరికి అప్పగిస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, సరైన తేమ శాతం ఉండి, తాలూ ,తరుగు లేకుండా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అంతేకాక ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం చెరువుకు సమీపంలో ఏర్పాటు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, వచ్చే సంవత్సరం కొనుగోలు కేంద్రాన్ని మార్చాలని చెప్పారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, తహసిల్దార్ యాదగిరి, ఏ. ఈ. ఓ .కీర్తి తదితరులు ఉన్నారు .




## అసభ్యకరమైన పోస్టులు పెడితే కేసులే

*మే 7 ప్రభాతవార్త తిప్పర్తి*



తిప్పర్తిఎవరైనా సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు చేసినా, ఫోటోలు మార్ఫ్ చేసి పెట్టినా, అవమానకర వ్యాఖ్యలు చేసినా – చట్టానికి ఇది నేరం. అని తిప్పర్తి ఎస్ఐ సాయి ప్రశాంత్ అన్నారుఇలాంటి పోస్టులు పెట్టే వారిపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాం. అని అన్నారు

## ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ నెట్బాల్ సెలక్షన్స్

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ మే 7*

ఈనెల 9వ తారీఖున శుక్రవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు సబ్ జూనియర్స్ 16 సంవత్స రాలలోపు బాల బాలికలకు నెట్ బాల్ సెలక్షన్స్ కలవు అని ఉమ్మడి నల్లగొండ జిల్లా జనరల్ సెక్రెటరీ జె.కిరణ్ కుమార్ తెలిపారు 31052009 లోపు ఉన్న క్రీడాకారులు దీనికి అర్హులు సెలక్షన్స్ కి వచ్చే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని రాగలరు సమయం ఉదయం 9 గంటలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్9160494743.

## వదిలి వేయబడ్డ బాలల రక్షణ కొరకు ఉయ్యాల ఏర్పాటు

*నల్గొండ .ప్రభాతవార్త .మే 07*



బుధవారం రోజు జిల్లా కేంద్ర ఆస్పత్రి మరియు శిశు గృహ నందు ప్రత్యేక ఏర్పాటు ఏర్పాటు చేయబడినటువంటి ఉయ్యాల కార్యక్రమం ప్రారంభించడం జరిగింది శ్రీమతి కె.వి.కృష్ణవేణి మాట్లాడుతూవదిలి వేయబడ్డ పిల్లలను సంరక్షి ంచడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రసూతి వైద్యశాలలు ,జిల్లా కేంద్ర ఆస్పత్రి మరియు శిశు గృహ నందు ప్రత్యేకంగా ఉయ్యాల ఏర్పాటు చేయడం జరిగింది .ఈరోజు జిల్లా కేంద్ర ఆస్పత్రి మరియు శిశుగృహ నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినటువంటి ఉయ్యాల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని శ్రీమతి కె.వి కృష్ణవేణి మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా అనాధ బాలలను వదిలేయడం లాంటివి చేయకూడదని తప్పనిసరి పరిస్థితుల్లో పిల్లలను పోషించలేని పరిస్థితి ఉన్నట్లయితే అట్టి పిల్లల్ని సంబంధిత హాస్పిటల్లో ఏర్పాటు చేసినటువంటి ఉయ్యాల నందు అప్పగించవలసిందిగా తెలిపినారు. జిల్లాలోని ఎవరైనా తప్పనిసరిగా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించి చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని సూచించడం జరిగింది అక్రమ దత్తత తీసుకున్నటువంటి దంపతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు మరింత సమాచారం కొరకు మహిళా శిశు సంక్షేమ శాఖ వారిని శ సంప్రదించాలని అన్నారుఈ కార్యక్రమంలో దిజూది చైర్ పర్సన్ చింతా కృష్ణ , దిజూదిమెంబర్ ఈద భాస్కర్, జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ శ్రీమతి అరుణ కుమారి, , శ్రీమతి రజిని రీజినల్ మెడికల్ ఆఫీసర్, తీళితీ కో ఆర్డినేటర్ హరిత డిసిపియు గణేష్ మరియు సిబ్బంది ,శిశుగ్రహ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జీ నెట్వర్క్ తెలంగాణ రియల్ హీరోస్ అవార్డ్ గ్రహీతలను అభినందించి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



*నల్గొండ .ప్రభాతవార్త. మే 0 7*

గత కొన్ని నెలల క్రితం అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పార్థీ గ్యాంగ్ ను చాకచక్యంగా సమర్ధవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించిన సి.సి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణు వర్ధన్ గిరి, ।గ్న్ఘ్త విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ విక్రమ్ సేవలను గుర్తించి జీ నెట్వర్క్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి చేతులమీదుగా తెలంగాణ రియల్ హీరోస్ అవార్డుని అందుకున్న సందర్భంగా జిల్లా ఎస్పీ తన ఛాంబర్లో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించే అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.

## సాగర్ బీసీ స్కూల్ ప్రిన్సిపల్ గా రవికుమార్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 7*



ఇప్పటివరకు ఇక్కడ ప్రిన్సిపల్ గా పనిచేసిన రాజశేఖర్ నిడమనూరు మండలం వేంపాడు స్కూల్ కి బదిలీ కాక ఆయన స్థానంలోకి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్పూర్ లో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న రవికుమార్ నియమితులైనారు ఆయన ఆయన బుధవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు బదిలీపై వెళ్లిన రాజశేఖర్ ని సిబ్బంది ఉపాధ్యాయులు ఘనంగా శాలువలతో సత్కరించారు

## శ్రీ చైతన్య పాఠశాలను రద్దు చేయాలి

*హాలియా, ప్రభాతవార్త, మే 7:*




ప్రభుత్వ అనుమతి లేకుండా విద్యార్థుల నుండి అడ్మిషన్స్ తీసుకుంటున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హాలియా పట్టణంలో పాఠశాల వాల్ పోస్టర్స్, కరపత్రాలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ ఖమ్మం బ్రాంచ్ కి చెందిన శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల యాజమాన్యం ఎలాంటి అనుమతి లేకుండా హాలియా, దేవరకొండ పట్టణంలో బ్రాంచీలు ఏర్పాటు చేసి అడ్మిషన్స్ నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ అధికారులు ఈ యొక్క పాఠశాల ని రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు బరితెగించి గ్రామీణ ప్రాంతాలలో కూడా బ్రాంచీలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మూతపడే అవకాశం ఉందని, దీని వలన పేద విద్యార్థులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని వాపోయారు. ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్ బాబు, కిరణ్, మహేష, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లచ్చిరాం నాయక్ సేవలు చిరస్మనియం

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మే 07:*




మండల పరిధిలోని రంగుండ్ల తండా నందు తాజా మాజీ ఎంపీపీ అంగోతు భగవాన్ నాయక్ తండ్రి లచ్చిరాం నాయక్ 9వ వర్ధంతి సందర్భంగా ఆహ్వాన మేరకునల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి విచ్చేసి స్వర్గీయ లచ్చిరాం నాయక్ విగ్రహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ లచ్చిరాం నాయక్ సేవలు చిరస్మనీయం అని అన్నారు. గిరిజనులకు అయన లేని లోటు తీరనిది అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, మాజీ బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షులు బీవీ రమణ రాజు,తాజా మాజీ సర్పంచ్ కోటియా నాయక్,మాజీ ఉప సర్పంచ్ బాబురావు నాయక్,జిల్లా బి.ఆర్.యస్ నాయకులు రమావత్ రవి కుమార్ నాయక్,మంగ్తా నాయక్,శ్రీను నాయక్,సర్దార్ నాయక్,శ్రీనివాస్ నాయక్, లచ్చిరాం నాయక్ కుటుంబ సభ్యులు,తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ సందర్శనగలు భాగంగా ముస్తాబ్ అవుతున్న విజయ విహార్

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ మే 7*

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు ఈనెల 12వ తేదీ నుండి 21వ తేదీ వరకు హైదరాబాదులో నిర్వ ఇస్తున్నారు మిస్ వరల్డ్ 2025 పోటీలను 12వ తేదీ బుద్ధ పూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ లో మిస్ వరల్డ్ పోటీ దార్ల సుదర్శన నేపథ్యంలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో విజయ విహార్ లో వసతి గృహాలు మరింత సుందరంగా ముస్తాబవుతుంది ఈ వేడుకలకు ఆసియా దేశాలకు సంబంధించిన 120 దేశాలకు సంబంధించిన మిస్ వరల్డ్ పోటీ దారులు సందర్శించనున్నారు



# ట్రాక్టర్ వినియోగం పెరిగింది.. చెత్తరిక్షా వినియోగం తగ్గింది

- ట్రాక్టర్ల రాకతో గ్రామాల్లో వృథాగా స్వచ్ఛ రిక్షాలు
- చిన్న వీధుల్లోకి ట్రాక్టర్లు వెళ్లలేక నిరీక్షణ
-దీంతో చెత్తసేకరణకు ఇంధన భారం
- చెత్త సేకరణ రిక్షాలపై నిరక్ష్యం..
-తుక్కుగా మారుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు





చిట్యాల రూరల్, మే 07, ప్రభాతవార్త :

మనం వాడే ఏ వస్తువైనా క్రమం తప్పకుండా వినియోగిస్తేనే మనుగడలో ఉంటుంది. వాడకుండా వదిలేస్తే పనికిరాకుండా పోతుంది. ఇదే పరిస్థితి పంచాయతీ రిక్షాలకు కూడా వర్తిస్తుంది. చెత్త సేకరణకు అందజేసిన రిక్షాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఓ మూలన పడేయడంతో తుప్పు పట్టి పనికిరాకుండా పోతున్నాయి. పల్లెలో చెత్త సేకరణతో పాటు పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని 2016లో స్వచ్ఛ భారత్ పథకం కింద ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించేలా ప్రభుత్వం ప్రతి గ్రామానికి చెత్త సేకరణ రిక్షాలు అందుబాటులోకి తీసుకొచ్చింది. కొంత కాలం పాటు పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరణ రిక్షాలలో చెత్త సేకరణను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించారు. కొన్ని రిక్షాలు దెబ్బతినడంతో సర్పంచులు, అధికారులు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో 2019లో పల్లె ప్రగతి కార్యక్రమం కింద ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్ మంజూరు చేసింది. దీంతో అన్ని పంచాయతీలు ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ను కొనుగోలు చేసి హరితహారంలో నాటిన మొక్కలకు నీరు పోయడం, ప్రధాన వీధుల్లోని రహదారుల వెంట తిరిగి చెత్త సేకరణతో పాటు గ్రామ పంచాయతీ పనుల నిమిత్తం ట్రాక్టర్ల వినియోగం పెరగడంతో చెత్త రిక్షాల వినియోగం తగ్గిపోయింది. అధికారులు కూడా వీటి గురించి పట్టించుకోవడం మానేశారు. పంచాయతీల్లో చిన్న చిన్న వీధుల్లోకి ట్రాక్టర్లు వెళ్లలేని పరిస్థితి రావడంతో చెత్తరిక్షాలు వినియోగిస్తే ప్రయోజనం ఉంటుంది. పెద్ద పంచాయతీల్లో చెత్త సేకరణకు ట్రాక్టర్లు సరిపోవడం లేదు. దీంతో రిక్షాలు కూడా వినియోగంలో ఉంటే సమస్య ఉండేది కాదని, వీటి మరమ్మతులకు కొంత నిధులు కేటాయిస్తే చెత్త రిక్షాల నిర్వహణ మెరుగుపడటంతో పాటు పంచాయతీలో స్వచ్ఛత ఉంటుందని కొందరు అభిప్రాయపడుతున్నారు.

### శిథిలావస్థకు చేరుతూ..

గతంలో జనాభా ప్రాతిపదికన ఆయా గ్రామాలకు రెండు నుంచి మూడు చెత్త రిక్షాలను అందించారు. పలు గ్రామాల్లో వీటి ఆనవాళ్ళు కూడా కనబడడం లేదు. వాటిని ఉపయోగించకుండా మూలన పడేయడంతో శిథిలావస్థకు చేరాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో రిక్షాల విడిభాగాలు తుప్పు పట్టిపోతున్నాయి. ట్రాక్టర్ వినియోగంలోకి వచ్చినప్పటికీ, అన్ని వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లని పరిస్థితి ఏర్పడుతోంది.

### మరమ్మతులు చేస్తే ప్రయోజనం..

అప్పట్లో నల్లగొండ జిల్లాలోని 502 గ్రామ పంచాయతీలకు రూ. 20వేల చొప్పున 1314 చెత్త రిక్షాలు ప్రభుత్వం కొనుగోలు చేసి జనాభా ప్రాతిపదికన రిక్షాలను గ్రామాలకు కేటాయించారు. చెత్త సేకరణలో భాగంగా నాడు ఇంటింటికి ప్రభుత్వం ఉచితంగా చెత్త బుట్టలను కూడా అందజేసింది. పంచాయతీ సిబ్బంది రిక్షాలను తీసుకొని వీధుల్లోకి వస్తే ఇళ్ల వాళ్లు చెత్త వేసేవారు. అలా సేకరించిన చెత్తను సిబ్బంది గ్రామ శివారులోని డంపింగ్ యార్డుల్లో వేసేవారు. వీటి నిర్వహణ బాధ్యత కూడా ఆయా పంచాయతీలకే అప్పగించింది. కొంతకాలం వీటిని గ్రామపంచాయతీలు సక్రమంగా వినియోగించారు. గత ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రతి పంచాయతీకి ట్రాక్టర్ అందుబాటులోకి వచ్చాయి. తడి, పొడి చెత్త వేరు చేసేందుకు సెగ్రిగేషన్ షెడ్లు, డంపింగ్ యార్డ్ లు నిర్మించారు. అప్పటినుంచి ట్రాక్టర్ల ద్వారానే చెత్త సేకరణ మొదలైంది. గ్రామాల్లో అప్పటి వరకు ఉపయోగించిన చెత్త రిక్షాలు వినియోగించుకోకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ట్రాక్టర్ తో గ్రామాల్లో చిన్న చిన్న వీధులు, ఇరుకైన రహదారుల వెంట చెత్త సేకరణ సాధ్యం కాదు. ప్రధాన రహదారి వెంట మాత్రమే చెత్త సేకరణకు వీలు ఉంటుంది. చిన్న చిన్న వీధుల్లో ఉన్నవారు చెత్త తీసుకొచ్చే వరకు చాలా సేపు వాహనం నిరీక్షి ంచాల్సి వస్తోంది. దీంతో ఇందనం ఖర్చు అధికమవుతుంది. గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్ తో నిత్యం చెత్త సేకరించేందుకు ఇంధనం భారంగా మారడమే కాకుండా హరితహారం మొక్కల సంరక్షణపై పర్యవేక్షణ కొరవడుతోంది. చిన్న పంచాయతీల్లో నెలకు ఖర్చులు బాగానే ఉంటాయని కొందరు పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. నిత్యం గ్రామాల్లో చెత్త సేకరణ ట్రాక్టర్ వీధుల వెంట తిరగడంతో రోజుకు చిన్న పంచాయతీల్లో సుమారు 2 లీటర్ల డీజిల్, పెద్ద పంచాయతీల్లో కనీసం 5 లీటర్ల డీజిల్ అవసరమవుతోందని అధికారులు చెబుతున్నారు. చెత్త రిక్షాలు వినియోగించి చిన్నచిన్న వీధులతో పాటు ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ చేస్తే కొంతమేర ఇంధనబారం తగ్గుతుందని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చెత్త రిక్షాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### తప్పు పట్టాయి.. వినియోగానికి అనువుగా లేవు
### - ఎస్వీ జయలక్ష్మి, ఎంపీడీవో, చిట్యాల



గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు రావడంతో చెత్త రిక్షాల ఉపయోగం తగ్గింది. గ్రామాల్లో మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉన్న రిక్షాలు తప్పు పట్టి వినియోగానికి అనువుగా లేవు. కొన్ని చోట్ల ఉన్నా మరమ్మతులు చేయించేందుకు నిధుల కొరత ఉంది. పంచాయతీల్లో ఎక్కువ శాతం మహిళా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. దీంతో మరమ్మతులు చేయించినా వాటిని నడిపేందుకు వారు ఆసక్తి చూపడం లేదు. ట్రాక్టర్లు వెళ్లలేని చిన్న చిన్న వీధుల వెంట చెత్తను పూర్తి స్థాయిలో సేకరించే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపడతాం.

### రిక్షాలు వినియోగంలోకి తెస్తే మేలు..
### నర్సింగ్ వెంకటేశం గౌడ్, గుండ్రాంపల్లి



గ్రామ పంచాయతీల్లో మూలన పడి ఉన్న రిక్షాలకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తెస్తే గ్రామాల్లోని అన్ని కాలనీల్లోని వీధుల్లో చెత్త సేకరణను సులభంగా చేపట్టవచ్చు. గ్రామాల్లో శుభకార్యాలు నిర్వహించుకునే సమయంలో వీటిని వినియోగిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

# లబ్దిదారులకు అందని ఇందిరమ్మ ఇల్లు

-లబ్దిదారుల ఎంపికలో అధికారుల ఇష్టారాజ్యం -గ్రామాలలో అర్హులైనవారికి మొండి చేయి
-ఎంపిడివో కార్యాలయం ముందు టిఆర్ఎస్ నాయకుల ధర్నా -అర్హులను గుర్తించాలని డిమాండ్



చింతపల్లి,7మే,ప్రభాతవార్త:

పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించి అర్హులకు కాకుండా అనర్హులకు పట్టం కట్టారని మండలంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చింతపల్లి మండల పరిధిలోని 34 గ్రామపంచాయతీలు,70 ఆవాస గ్రామాలు ఉండగా, ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించేందుకు మండల వ్యాప్తంగా సుమారు 450 ఇండ్లు మంజూరు చేసింది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామంలో ఉంటూ పూరి గుడిసెగానీ,రేకుల ఇండ్లుగానీ ఉన్నవారిని లబ్దిదారులుగా గుర్తించాలని నిబంధనలు ఉన్నాయి.కానీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించి లబ్దిదారులను ఎంపిక చేశారని, మండలంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇదిలా ఉండగా,లబ్దిదారుల ఎంపికలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆరోపిస్తూ బిఆర్ఎస్ నాయకులు ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిబంధనల ప్రకారం గ్రామ కమిటీల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసిన తరువాత సుమారు 5 ఎకరాల భూమి కలిగి ఉన్నవారే లబ్దిదారులుగా ఉండాలి,ఇన్కమ్‌టాక్స్ చెల్లించేవారు,క్రెడిట్‌కార్డు పరపతి ఉండవద్దు, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం ఉన్నా కూడా వారు అనర్హులుగా ప్రకటించబడతారు.కానీ మండలంలో ఇల్లు,భూమి,నాలుగు చక్రాల వాహనాలు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నవారినికూడా అర్హులుగా ఎంపిక చేశారు.మండల కేంద్రం తోపాటు వింజమూరు ,కుర్మేడు ,కురంపల్లితో పాటు వివిద గ్రామాలలో అనర్హులే లబ్దిదారుల జాబితాలో వున్నారని లబ్దిదారులు గగ్గోలు పెడుతున్నారు.గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులతోపాటు ప్రత్యేక అధికారులు ఇల్లిల్లు తిరిగి అర్హులను గుర్తించాల్సి ఉండగా,అధికార పార్టీకి వత్తాసు పలికేవారికి,వాళ్లకు నచ్చినవాళ్లకు, నచ్చిన మెచ్చినవారికి ఇండ్లు కేటాయించారని మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల ఇష్టారాజ్యం:

ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో అధికారులు చేతివాటం ప్రదర్శించారని,ఇప్పటికే మండలంలోని అర్హులైన లబ్దిదారులు ఆరోపిస్తుండగా,అధికారులు మాత్రం అర్హులను గుర్తించామంటూ అర్హుల జాబితాను జిల్లా స్థాయి అధికారు లకు అందజేశారు.గ్రామాలలో అర్హులైన వారు తమకు ఇల్లు కేటాయించాలని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

### అర్హులకు మొండి చేయి:

ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన ఇండ్లలో అర్హులకు కాకుంఆ అనర్హులకు కేటాయించి అర్హులకు మొండి చేయి చూపించారు .గ్రామంలో కనీసం ఇల్లులేనివారిని కూడా అధికారులు గుర్తించలేకపోయారంటే అధికారుల పనితీరు అద్దం పడుతుంది.కేవలం అధికార పార్టీ నాయకులకు,సానుకూలమైన వ్యక్తులను జాబితాలో ప్రకటించడంతో నిజమైన లబ్దిదారుడు నష్టపోవాల్సి న పరిస్థితి ఏర్పడింది.ఈ లబ్దిదారుల ఎంపికలో పూర్తిగా గ్రామ,మండలస్థాయి అధికారుల వైఫల్యం కనబడుతోంది.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అనర్హులను జాబితానుండి తొలగించి అర్హులను గుర్తించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### ఆదిమాళ్ల కళమ్మ,చింతపల్లి:



గత 15 సంవత్సరాలుగా చింతపల్లి ఎస్సీ కాలనీలో పూరిగుడిసెలో జీవనం సాగిస్తున్నాను. కూలిపనులపైనే ఆధారపడి ఉన్నాము.గతంలో డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల జాబితాలో నా పేరు వచ్చినప్పటికీ డ్రాలో రాలేదు.అప్పుడు అర్హురాలిని అయినా,నేను ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హురాలిని ఎలా అయ్యాను అని అధికారులను ప్రశ్నించారు.మాయందు దయ ఉంచి అధికారులు పూర్తి విచారణ జరిపి మాకు న్యాయం చేయాలి

### వొళ్లవోజు ఇద్దయ్య,హోమంతలపల్లి:



మేము గ్రామంలో వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ పూరిగుడిసెలో దర్భర జీవనం సాగిస్తున్నాం.గ్రామ మండల అధికారుల దృష్టికి గత 2 సంవత్సరాలుగా మాకు ఉపాధి కల్పించాలని కోరినా పట్టించుకోలేదు.కావున జిల్లా అధికారులు స్పందించి మమ్మల్ని ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చేర్చాలని కోరుతున్నాము.

### ఆదిమాళ్ల సైదులు,చింతపల్లి:



మేము చింతపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో పూరిగుడిసెలో కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము.గతంలో డబల్ బెడ్రూం ఇండ్ల జాబితాలో,ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మా పేరు రాలేదు.వర్షాకాలంలో చాలా దుర్భర జీవితం గడపాల్సి న పరిస్థితివుంది.కావున అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇండ్ల జాబితాల్లో మాకు ఇంటిని నమోదు చేయగలరు.

# పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై దాడులకు సంపూర్ణ మద్దతు

**-నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి**

*మిర్యాలగూడ, మే 7 (ప్రభాతవార్త)*

దేశ రక్షణ కోసం పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై కేంద్రం చేపడుతున్న దాడుల పట్ల సంపూర్ణమద్దతు ప్రకటిస్తున్నట్లు నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడపట్టణంలోని మున్నా యమహాషోరూమ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంల ోఅయన పాల్గొని మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26మంది పర్యాటకుల మృతికి ప్రతీకారంగాకేంద్ర ప్రభుత్వం అపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్తాన్‌లోని సుమారు 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి ధ్వంసం చేయడం, ఉగ్రవాదులు హతం చేయడం పట్ల భారత సైన్యాన్ని అభినందించారు. ప్రభుత్వం అపరేషన్‌కు పూర్తి సహకారం ఉంటుందని, ప్రజలు దేశ సమగ్రతసమైక్యత కోసం పాటుపడుతారన్నారు. యుద్ధం వస్తే సైన్యం దీటుగా సమాధానం ఇస్తుందన్న ధైర్యంఅపరేషన్ విజయవంతం కావడంతో ప్రజల్లో కలిగిందని అన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ



ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కె.శంకర్‌నాయక్, అంబర్‌పేట ఎమ్మెల్యే వెంకటేశం, సీనియర్ నాయకులు వగిడి రామలింగయ్యయాదవ్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి,గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, ముజ్జారామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం తరలిస్తే కఠిన చర్యలు

*మిర్యాలగూడ, మే 7 (ప్రభాతవార్త)*

పలు సమస్యలపై స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ న్యాయం జరుగుతుందన్నభరోసా కల్పించాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్రపవార్ పోలీస్ అధికారులను అదేశించారు. బుధవారం నల్లగొండజిల్లా దామరచర్ల మండల పరిధి రాష్ట్ర సరిహద్దుగా ఉన్న వాడపల్లి చెక్‌పోస్ట్‌ను, పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ సామాన్యుల రక్షణపై పూర్తిస్థాయిలో ఫోకస్ చేసినట్లు చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలందించాలని సిబ్బందికి సూచించారు. మిల్లర్లు, రైతుల పేరిట ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగాధాన్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే 7లారీలో తరలిస్తున్న ధాన్యం పట్టుకొని 14మందిపై కేసులు నమోదుచేసినట్లు చెప్పారు. వాడపల్లి,



నాగార్జునసాగర్ వద్ద మార్కెటింగ్, రెవిన్యూ, పోలీసులతో కలిసి ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.గంజాయి, పిడిఎస్, ఇతర అక్రమ రవాణాలకు పాల్పడకుండా పటిష్టమైన నిఘా వేసినట్లు చెప్పారు. ప్రభుత్వంతెలంగాణ రైతులకు అందిస్తున్న బోనస్ ఇతర రాష్ట్రాల దళారులు ఖాజేసే ప్రయత్నం చేస్తే సమాచారం అందించాలని కోరారు.అయన వెంట మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు, రూరల్ సిఐ పిఎన్‌డి ప్రసాద్, వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డిలున్నారు.

# మహిళల భద్రతే షీటీమ్ లక్ష్యం

**-మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ నరేష్**

*మిర్యాలగూడ, మే 7 (ప్రభాతవార్త)*

సమాజంలో సామాజిక వివక్షత లేకుండా సమానత్వంతో మహిళలు జీవించేందుకు అవసరమైనభద్రత, వారి హక్కుల పరిరక్షణ, ఈవ్‌టీజింగ్ తదితరముల లక్ష్యమే షీటీమ్ బాధ్యత అనిమిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ కె.నరేష్ తెలిపారు. బుధవారం స్థానిక జ్యోతిహాస్పిటల్‌లో మిర్యాలగూడ షీటీమ్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలుచేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు.సామాజిక మాధ్యమంలో మహిళల పట్ల అసభ్య సందేశాలు ఫోన్ కాల్స్ ద్వారావేధింపులకు గురి అయితే సైబర్ క్రైమ్ అవుతుందన్నారు.




అసుపత్రులు, బహిరంగ ప్రదేశాల్లోమహిళలపై వేధింపులు జరిగితే ఈవ్‌టీజింగ్ క్రింద కేసులు నమోదు చేస్తామన్నారు. అపదలో ఉన్న అమ్మాయిల రక్షణకు తక్షణ సాయంగా 100, 112,181 హెల్ప్ లైన్లకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీవనజ్యోతి, ఎఎస్ఐలు నందిపాటి ప్రభాకర్, కోడిరెక్క తబితా,షరీఫ్,హెడ్‌కానిస్టేబుల్ ఎండి హుస్సేన్, సిబ్బంది రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పారిశుద్ధ్యానికే ప్రాధాన్యత

**-తాజా మాజీ 20వ కౌన్సిలర్ శేఖర్‌రెడ్డి**

*మిర్యాలగూడ, మే 7 (ప్రభాతవార్త)*



పట్టణ ప్రజల ప్రజారోగ్యానికి ప్రథమ ప్రాధాన్యతలో భాగంగా పారిశుద్ధ్యానికే ప్రియారిటీ ఉంటుందని20వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టణ పారిశుద్ధ్యాన్ని పట్టించుకోకపోవడంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీస్లంపులు పూర్తిగా మట్టితో నిండిపోయాయని, దీంతో అవి నిరుపయోగంగా మారి ఇండ్ల నుండి వచ్చే వృదానీరు నిలువ ఉండడం వల్ల ప్రజలు దోమల బారిన పడి ఇబ్బందులు పడ్డారన్నారు. దీనిపై స్థానిక మున్సిపల్అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసి కాలనీ, వార్డుల వారీగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక క్షేత్రస్థాయిసమావేశాన్ని ఏర్పాటు చేసి డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసి పూర్తిగా వాడుకునే వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు.అందుకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గందం రామకృష్ణ, చంద్రమౌళి, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బీజేపీ నాయకులు

*.మాడుగులపల్లి, మే 07(ప్రభాత వా౦*

బిజెపి, మండల పార్టీ అధ్యక్షులు ఇటీకాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో మాడుగులపల్లి మండల కేంద్రంలో ఐకెపి (పిఎసిఎస్) సెంటర్ ను సందర్శించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాల కారణంగా మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం తడిసిపోతుంది కావున రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా అధికారులు చర్యలు తీసుకొని వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం పిఎసిఎస్ రికార్డును తనిఖీ చేశారు అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ఒక క్వింటా ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తున్నందున,వెంటనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇస్తానని ఇప్పుడు సన్న వడ్లకే ఇస్తానని మాట తప్పిందని అన్నారు, కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్ రెడ్డి, పాలూరి వెంకట్ రెడ్డి సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాడుగులపల్లి బూత్ అధ్యక్షులు గంగరాజు, మండల నాయకులు బోలగాని ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# వినియోగదారుల సేవలే లక్ష్యంగా పనిచేయాలి

*మిర్యాలగూడ, మే 7 (ప్రభాతవార్త)*



వ్యాపారస్తులు వ్యాపార దృక్పధాన్ని విడనాడి వినియోగదారులకు నాణ్యమైన మెరుగైనసేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు.పట్టణంలో బుధవారం సాగర్‌రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మున్నా యమహాషోరూమ్‌నుస్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), అంబరిపేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సాకేతిక పరిజ్ఞానంతో ప్రమాదాల నివారణతో పాటుఇంధన పొదుపుతో యువతకు, మహిళలకు సౌకర్యవవంతంగా ఉండే ద్విచక్రవాహనాలను ప్రస్తుత మార్కెట్‌లో అందుబాటులో ఉంచి వాటిని సరసమైన ధరలకు విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రమోద్, రాష్ట్ర సేల్స్ హెడ్ సత్యనారాయణ, కమలాకర్, మెయిన్‌బ్రాంచ్ హెడ్ మహేందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్‌నాయక్, ముజ్జా రామకృష్ణ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేశ్‌యాదవ్, వగిడి రామలింగయ్య, నూకల వేణుగోపాల్‌రెడ్డి,గాయం ఉపేందర్‌రెడ్డి, చిలుకూరి బాలు, మర్ల చంద్రారెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, మైలారుశెట్టి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ పహల్గాం బాధితులకు తగిన న్యాయం

*బీబీనగర్, మే 7 (ప్రభాతవార్త):*



భారత ప్రభుత్వం ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి మద్దతుగా మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన, గాయపడిన బాధితులకు భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ద్వారా తగిన న్యాయం జరిగిందని దేశమంతా భావిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, మండల యువమోర్చా అధ్యక్షుడు కసగోని వంశీ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు ప్రదీప్ గౌడ్, పంజాల వంశీ గౌడ్, సాయి దత్త, ప్రధాన కార్యదర్శి గూడూరు శ్రీనివాసరెడ్డి గౌడ్, భాస్కర్ గౌడ్, భాను గౌడ్, మోతే కుమార్, బ్రహ్మచారి, మహిళా నాయకులు రేణుక, మమత తదితరులు పాల్గొన్నారు.

## 20న ఉపాధిహామీ రక్షణ కోసం 20న దేశవ్యాప్త సమ్మె



హుజూర్‌నగర్ రూరల్, మే7, ప్రభాతవార్త:

దేశంలోని కార్మికుల గ్రామీణ ఉపాధి కూలీల హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 20న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని తెవ్యకా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ పిలుపు నిచ్చారు. బుధవారం అమరవరం గ్రామంలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా,రైతాంగ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు.2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ బీజేపి ప్రభుత్వం ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీని ఎత్తివేయాలని కుట్రలను చేస్తూ అనేక కొత్త జీవోలను తెస్తూ కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ కూలీకి రూ10 లక్షలు ప్రమాద బీమా సౌకర్యము ఇవ్వాలని,పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్ చేశారు.కార్యక్రమంలో షేక్ సైదా,తేనె సీతారాములు, కూలీలు తేనె లింగమ్మ,పోసనబోయిన భద్రమ్మ,తేనె ఎంకమ్మ, తేనె నర్సమ్మ,కనుకుట్ల అరుణ,పోసనబోయిన గోవిందమ్మ,పిట్టల యల్లేశ్వరి ,ములకలపల్లి ఉపేంద్ర,జిట్టబోయిన మంగమ్మ,జిట్టబోయిన గోవర్ధన,సరిత,సిద్ధం వెంకమ్మ,జిట్టబోయిన మట్టమ్మ,జిట్టబోయిన వెంకటేశ్వర్లు,పోసనబోయిన వెంకటేశ్వర్లు,దూబ బాలయ్య పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి వర్ధంతి

నేరేడుచర్ల మే 1 ప్రభాతవార్త:



స్వాతంత్ర సమరంలో ఆంగ్లేయులతో పోరాడిన అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన స మితి ఆధ్వర్యంలో బుధ వారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలి వద్ద సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అల్లూరి చిత్రపటానికి పూలమాలు వేసి మాట్లాడుతూ అమాయకులైన మన్యం ప్రజలను చేరదీసి వారిని చైతన్య పరచి తెల్లదొరలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని రగిలించిన తొలి తెలుగు వీరుడు అల్లూరి సీతారామరాజు అని గుర్తు చేశారు, దేశంలో ఉన్న ప్రతి యువకుడు అల్లూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ సిఐటియు మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి కార్మిక నాయకుడు అనగంటి మీనయ్య ఎర్రమళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### 10 నుంచి న్యాయవాదుల రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

నేరేడుచర్ల మే 7 ప్రభాతవార్త



ఈనెల 10,11 తేదీలలో మంచిర్యాల లో జరిగే న్యాయవాదుల రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా నాయకుడు ప్రముఖ న్యాయవాది చిత్రం విశ్వనాథ్ బుధవారం కోరారు.న్యాయవాదులు తమ వృత్తి నైపుణ్యత ను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణ తరగతులలో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్, ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్, ప్లీడింగ్ అండ్ డ్రాఫ్టింగ్స్, నూతన చట్టాలపై అవగాహన తరగతులు జరుగుతాయి అన్నారు,నిరంతరం కేసుల పరిష్కారం కోసమే కాకుండా వృత్తికి సంబంధించి నైపుణ్యాల అధ్యయనం, సమాజ అధ్యయనం కూడా ముఖ్యమే నని న్యాయవాదులు తరతమ భేదం లేకుండా సూర్యాపేట జిల్లాలో ఉన్న అన్ని కోర్టుల నుండి అధిక సంఖ్యలో హాజరై ఈ శిక్షణా తరగతులను ఉపయోగించుకొని వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలని కోరారు.



## రజక సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా దీప

హుజూర్ నగర్ టౌన్, మే 7, ప్రభాతవార్త :



జిల్లా రజక సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలుగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన గూడెపు దీప ను నియమిస్తూ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి ఆదేశానుసారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చీరాల ప్రకాష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నూతన రజక సంఘం మహిళ అధ్యక్షురాలుగా నియమించ బడిన గూడెపు దీప మాట్లాడుతూ రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తా ని తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ జేశారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అన్నదానం

హుజూర్ నగర్ టౌన్, మే 7, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో బుధవారం ఆరాధన స్వామి వారి శాంతి కళ్యాణం పూజలు ఆలయ కమిటీ, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు ఘనంగా నిర్వహిం చారు 2 వేల మందికి నిర్వహించిన అన్న దాన కార్యక్రమాన్ని పట్టణ ఎస్సై జి ముత్తయ్య ప్రారంభిం చారు. సాయంత్రం వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఊరే గింపు పట్టణములో వందలాది మంది భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపుసంఘ ఉపాధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు, పద్మ శాలి సంఘం జిల్లా అధ్య క్షుడు బొద్దు గోవింద రావు విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవా ధ్యక్షులు చేపూరి నరసింహా చారి రాగి శ్రీనివాస చారి, పట్టణ కార్పెంటర్స్ అధ్య క్షులు గోదూరి బ్రహ్మచారి కార్య దర్శి ఉపేంద్ర చారి, కోశాధి కారి రాగి రాజ శేఖర్ చారి, రాళ్ల బండి శ్రీనివా సచారి, శ్రీపాది నర సింహాచారి, పెద్దోజు సూర్యనారాయణ చారి, కాతోజు శివాచారి, చికాకుల హరీష్ చారి. కేశవరపు విజయ్, మహంకాళి శంకర్, సూరోజు శ్రీనివాస్ చారి బ్రహ్మ చారి, సోమావారి పాపా చారి, బ్రహ్మచారి, లక్ష్మణాచారి, పూజారి నవీన్, రుద్రోజు శ్రీనివాస చారి, శ్రీపాదూ రంగయ్య చారి మంగాచారి, రాగి భద్ర చారి రావుల రమ, చేపూరి పద్మ చికాకుల రామ సీతమ్మ, స్వాతి నాగమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

## అనాథలకు, వృద్ధులకు ఆహారం అందజేత

చింతలపాలెం (ప్రభాత వార్త) మే 7



:వృద్ధులకు, వికలాంగులకు, అనాథ పిల్లలకు ఆహారం అందజేయడం చాలా సంతో షంగా ఉందని మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన అమ్మ మెడికల్ షాప్ యజమాని గొర్రె నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కోదాడ లోని శనగల రాధ కృష్ణ ఆశ్రమంలో 150 మందికి, అదే విధంగా మట్టపలి చర్చిలో ఉన్నటువంటి వృద్ధులకు 30 మందికి ఆహారం, పండ్లు అందజేశారు. తన నాయనమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా అనాథలకు, వృద్ధులకు, వికలాంగులకు ఆహారం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఎవరైనా ఆహారాన్ని వృధా చేయవద్దని, భోజనాలు మిగిలి ఉంటే అనాథ ఆశ్రమాలకు పంపించడం ద్వారా వారి ఆకలి ఒక్కరోజు తీర్చే వారమైతమని తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, శనగల రాధ కృష్ణ ఆశ్రమం సంస్థ వారు పాల్గొన్నారు..

## భక్తిశ్రద్ధలతో వాసవి మాత జయంతి

నేరేడుచర్ల మే 7...

వాసవి మాత జయంతిని స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు కుంకుమ పూజ గోపూజ నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు ప్రధాన కూడలి వద్ద చలివేంద్రం లో తవిడిశెట్టి రామ నరసయ్య అయిత ముత్తయ్యల జ్ఞాపకార్థం అయిత శంభులింగం ఉదయలక్ష్మి కృష్ణ సుమంత్ ముక్క ప్రదీప్ జ్యోతిర్మాయిలు పులిహోర మంచినీరు మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి , డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గార్లపాటిఅరుణకుమారి, జిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్ చార్జి రాచకొండ శ్రీనివాసరావు, పండుగలు సాంప్రదాయాల జిల్లా ఇన్ చార్జి వీరవల్లి శ్రీలత, జిల్లా వాసవి మాత పారాయణం ఇన్ చార్జి కందిబండ వాసంతి, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ నరసింహారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు అయిత కృష్ణ సుమంత్, ప్రధాన కార్యదర్శి గరిణె వాసు,వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, మా శెట్టి సైదయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఊటుకూరి నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, ఉప్పల కృపాకర్,అనంతల సత్యనారాయణ, కందిబండ హరి, పైడిమర్రి వాసు, చందా కిషన్, కందిబండ నర్సింహా,

# హుజూర్ నగర్ వార్త

## విద్యార్థులంతా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మేళ్లచెరువు మే 7 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిర కార్యక్రమాల ప్రారంభసభలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులంతా వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, నైపుణ్యతను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశారని అన్నారు. తల్లిదండ్రులంతా శ్రద్ధతో తమ తమ పిల్లలను ప్రోత్సహించిశిక్షణ శిబిరాలను పంపాలని కోరారు. స్పోకెన్ ఇంగ్లీష్, సైన్స్ ప్రయోగాలు, గణితం పజిల్స్, హ్యాండ్ రైటింగ్, 6 నుంచి 9వ తరగతి వరకు పలు అంశాల గురించి బోధించారు. యోగా, క్రీడలు నిర్వహించారు. విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో నారపరెడ్డి, సత్యప్రసాద్,నర్సింహారావు,రమేష్,ఉపేందర్, రషీద్,నర్సింహారెడ్డి, కోటేశ్వరరావు,బాలరాజు,పద్మతోపాటు పలువురు ఉపాధ్యాయులు, వాలంటీర్లు,స్కూల్ కమిటీ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాపురంలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

మేళ్లచెరువు మే 7 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భూక్య రాములునాయక్ మాట్లాడుతూ విద్యార్థులంతా శ్రద్ధగా శిక్షణ శిబిరంలో పాల్గొనాలని, విద్య నైపుణ్యత పెంచుకోవాలని కోరారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు అన్ని సబ్జెక్టులను బోధించారు. తదుపరి క్యారమ్, చెస్, వివిధ రకాల క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గంధం రంగా రావు,కొట్టె రవీందర్,హనుమంతరావు,మధు, నాగేశ్వరరావు, మదన్‌మోహన్‌గుప్త, శ్రీనివాసరావు,మధు, భాస్కర్‌రావు,రహీనా, ఉపేందర్, చంద్రశేఖర్‌తోపాటు పలువురు ఉపాధ్యాయులు,విద్యా వాలంటీర్లు,స్కూల్ కమిటి సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు మే 7 ప్రభాతవార్త



స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం పల్లకీ సేవల ఉత్సవం, పారాయణములు,అభిషేకములు, అర్చనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు వైభవంగా జరిగాయి. ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి ఆలయంలో గణపతి హోమములు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కు మారాచార్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటి లో అడ్రస్ లేని డంపింగ్ యార్డ్

**-అస్తవ్యస్తంగా పారిశుధ్యం -కంపు కొడుతున్న కాలనీలు -మురుగుతో నిండిన కాల్వలు- డంపింగ్ ఏర్పాటు తీవ్ర జాప్యం**
**-.ప్రజలపై విజృంభిస్తున్న దోమలు-పొంచి ఉన్న అంటువ్యాధుల ప్రమాదం-చిత్తశుద్ధిలేని అధికారులు**

ఆలేరు, ప్రభాతవార్త:


రాజధానికి సమీపంలో యాదాద్రి భువనగిరి జిల్లా .జిల్లా కేంద్రానికి అతి సమీపంలో గల మున్సిపాలిటీనే ఆలేరు. నియోజకవర్గానికి కేంద్రమైన ఆలేరు మున్సిపాలిటీలో పారిశుద్ధం లోపించి పరమ చెత్తగా మారడంతో అంటువ్యాధులు పొంచే ప్రమాదం దాపురించింది. నిత్యం ఉన్నత అధికారులు ,ప్రజాప్రతినిధులు రద్దీగా తిరిగే ఈ మున్సిపాలిటీ కేంద్రంలో పారిశుద్ధం లోపించి నిత్యం పట్టణ ప్రజలను సమస్యలు వెంటాడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఎంతోమంది పాలకులు మారుతున్న ఆలేరు మున్సిపాలిటీ తలరాతలు మాత్రం మారడం లేదు .ఏ వీధిలో చూసినా చెత్తాచెదారంతో నిండిన మురుగు కాలువలే దర్శనం ఇవ్వాల్సిన దుస్థితిదాపురించింది. పారిశు న్యిర్వహణ సరిగా లేక అధ్వానంగా మారింది. రోడ్లు, వీధులు,డ్రెయినేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో దోమలువిపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తడి, పొడి చెత్త సేకరించి తీసుకెళ్లాల్సిట్రాక్టర్లు వారానికోసారి వస్తున్నాయి. డ్రెయినేజీల్లో మట్టి, చెత్తేరుకుపోయింది. దీంతో మురుగు నీరు నిలిచి దుర్వాసవస్తోంది. ఈక్రమంలో దోమలు పెరిగి ప్రజలకు నిద్రలేకుండాచేస్తున్నాయి.. ఇళ్ల మధ్య రోడ్లపై చెత్తకుప్పలను రోజుల తరబడి తొలగించకపోవడంతో ఫిర్యాదుచేసినా అశ్రద్ధ వహిస్తున్నారు. దోమలు కుట్టి జ్వరాల బారిన పడిఆస్పత్రులకు వెళ్తున్న వారి సంఖ్య



పెరుతోంది. పన్నుల శ్రద్ధాపే అధికారులు సౌకర్యాల కల్పనలో నిరక్ష్యంవహిస్తుండడంపై ప్రజలు ఆగ్రహిస్తున్నారు. ఆలేరు మున్సిపాలిటీ ఏర్పడి ఐదు వసంతాలు పూర్తియిన నేటికీ మున్సిపాలిటీ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకపోవడం ఆలేరు అభివృద్ధి జరగలేదన డానికి నిలువెత్తు నిదర్శనం మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తను రహదారుల పక్కన, పట్టణ శివారులో ఉన్న పెద్దవాగులో పారబోస్తున్నారు. డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం లో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఆలేరు మున్సిపాలిటీలో 12వార్డులున్నాయి. సుమారు 5530 నివాస గృహాలు 22,725 మంది జనాభా ఉన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 2.4మెట్రిక్ నటన్నుల తడి, పొడి చెత్తను సేకరిస్తున్నారు.ఇది ఇలా ఉంటే. చెత్తను పందులు రోడ్డుపైకి లాగడం, వర్షం వచ్చిన ప్పుడు అది చిత్తడిగా మారడంతో వాహనాలు జారి పడిన సంఘటనలు ఉన్నాయి. దీనికి తోడు చెత్తకు నిప్పు పెట్టిన సమయంలో పొగ వ్యాపించి





దగ్గరలో నివసించే ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చెత్త కుప్పల వద్ద పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని దోమలు పెరిగి అనారోగ్యానికి గురవుతున్నామని పట్టణ ప్రజలు వాపోతున్నారు. స్థల సేకరణే అసలు సమస్య..డంపింగ్ యార్డు నిర్మాణానికి స్థల సేకరణ చేయ డంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. డంపింగ్ యార్డు నిర్మాణానికి మొదటగా తెలంగాణ సాం ఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సమీపం లో స్థలాన్ని గుర్తించారు. కాగా అక్కడున్న పాఠశాల విద్యార్థులు, స్థానికులు వ్యతిరేకించారు. ఆ తరువాత ఎస్సీ కాలనీ సమీపంలో ఎర్రకుంట వద్ద డంపింగ్ యార్డు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇక్క దున్న రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో సాయిగుడెం సమీపంలో 844 సర్వే నంబర్లో రెం డు ఎకరాల స్థలాన్ని కేటాయించారు.ఈ స్థలానికి చేరుకోవడానికి సరైన దారి లేకపోవడంతో డంపిం గ్ యార్డు నిర్మాణ పనులు జరగడం లేదు. ఇప్పటికై నా అధికారులు స్పందించి మున్సిపాలిటీలో డం పింగ్ యార్డును ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు

## యాదగిరి గుట్ట



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్

తుర్కపల్లి, మే 7 ప్రభాతవార్త



పెద్దతండ, ములకలపల్లి, తుర్కపల్లి, వెంకటాపూర్ ,వాసాలమర్రి గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం తహసిల్దార్ దేశ నాయక్ పరిశీలించారు ధాన్యం కొనుగోలు రిజిస్టర్ను పరిశీలించారు.సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన లారీలలో గోదాములకు తరలించారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, పాల్గొన్నారు

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

ఆలేరు, మే 7 ప్రభాతవార్త



అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం ఆలేరు పట్టణంలోని సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఇద్దరమ్మా కమిటీ పేరుతో రాజకీయం చేస్తున్నారని మండిపడరు. అధికారులే అర్హులైన పేదలందరికీ ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూ దగాని సత్య రాజయ్య, పి క్క గణేష్, సంఘీ రాజు మిట్ట శంకరయ్య, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారికి ఐలయ్య ప్రత్యేక పూజలు

రాజాపేట, మే 7 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం ఆర్యవైశ్యుల ఇలవేల్పు, కులదైవమైన శ్రీ వాసవి కన్యాకపరమేశ్వరి అమ్మవారి జన్మదినం పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారి చిత్రపటం ముందు పూజలు నిర్వహించారు. గోత్రనామా చానలతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూర్ణకుంభంతో, వేదమంత్రాలతో స్వాగతం పలుకగా ప్రత్యేక పూజలు చేసిన బీర్ల ఐలయ్యకు పూలమాల విశేషలులతో సత్కరించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య దాతృత్వంతో ఆలయానికి వేసిన రంగులను ఆయన పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులతో తనకు చిన్నప్పటినుండి స్నేహ సంబంధాలు కొనసాగుతున్నాయని, తన గెలుపులో మెజారిటీలో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. క్రమశిక్షణ వర్తక వ్యాపారం ఇతరులతో నడుచుకునే విధానం ఓపిక పలు అంశాలలో ఆర్యవైశ్యుల ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు ఇంజ నరేష్, నమిల కేదారి, కళ్లెం పాండు, రఘునాథపురం రమేష్, కాజమ్మ జీవిత సర్పంచి బెజూగం రాజేశ్వర్, మార్త జగదీశ్వర్, నంగునూరు రాజు, నంగునూరు సోమయ్య ఉప్పల శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్, ఇమ్మడి నర్సింలు, ఉప్పల రమేష్,బెజగం శ్రీనివాసులు, తదితరులున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పి సత్కరించారు. శుభకార్యాలలో... రాజాపేట మండలం దూది వెంకటాపురం యూత్ కాంగ్రెస్



గ్రామ నాయకుడు నాగేష్ అన్న కొడుకు పుట్టినరోజు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెమలే మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్, కేదారి గౌడ్, వెంకటాపురం ఏసు ,బీంగి రమేష్ , రామ్ రెడ్డి, కళ్లెం పాండు, వెంకటాపురం కరుణాకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. రాజపేట మాజీ సర్పంచి అంకతి బాలయ్య మనుమరాలు శారీ ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. గౌటే లక్ష్మణ్, అంకతి బాలయ్య, తదితరులు ఉన్నారు.

## కార్మిక ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలి

తుర్కపల్లి, మే 7 ప్రభాతవార్త



క్తార్మిక ఐక్య పోరాటాలను ఉదృతం చెయ్యాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. బుధవారం ములకలపల్లి గ్రామంలో మేడే నిర్వహించారు. సిపిఎం పార్టీ జెండాను శాఖ కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ ఆవిష్కరించారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం కార్పోరేట్ల ప్రయోజనాల కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 రద్దుచేసి వాటికి బదులు కార్మికులను మోసగిస్తూ 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చారని అన్నారు. కనీస వేతనం సంఘం పెట్టుకునే హక్కు, సమ్మెకు కాలరాయపద్దాయని ,8 గంటల పనిని 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతరాజు జహంగీర్, కొక్కొండ లింగయ్య, సిల్వర్ పెంటయ్య, కోట నాగరాజు, గుండెబోయిన బాలకృష్ణ, కోట మల్లేష్ ,వల్లపు స్వామి పాల్గొన్నారు

## పహల్గావ్ బాధితులకు తగిన న్యాయం

తుర్కపల్లి, మే 7 ప్రభాత వార్త



భారత ప్రభుత్వం ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయ వంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి మద్దతుగా తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన కాశ్మీర్ ఉగ్రదాడిలో గాయపడిన, మరణించిన బాధితులకు భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ వారికి తగ్గ న్యాయం జరిగిందని దేశమంతా భావిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూర్ కు మద్దతు



రాజాపేట, మే 7 ప్రభాతవా ర్త

భారత ఆర్మీ ఆపరేషన్ సింధూర్ కు మద్దతు తెలుపుతూ బుధవారం రాత్రి రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బిజెపి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు జాతీయ పథకాన్ని చేత పట్టుకొని నినాదాలు చేశారు భారత సైన్యం పూర్తి మద్దతు తెలుపుతూ ఆపరేషన్ సింధుర్ కు సంఘీభావం.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తుర్కపల్లి ,మే 7 ప్రభాత వార్త



తిరుమలాపురం గ్రామానికి చెందిన శ్రీ పలుగుల మైసమ్మ పెయింటర్స్ యూనియన్ సభ్యుడు తిగుళ్ల శ్రీధర్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి పెయింటర్ యూనియన్ తరపున 5000 రూపాయలు, 50 కిలోల బియ్యం, శ్రీ గణపతి పెయింటర్ షాప్ తరపున 2000 రూపాయలు, 5 కిలోల నూనె, బెల్టా హోమ్స్ ఇంటర్ షాప్ తరఫున వెయ్యి రూపాయలు, జగదేవ్పూర్ పెయింట్ షాప్ తరఫున 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు హుస్సేన్, మాజీ కోశాధికారి శ్రీశైలం, యూనియన్ సభ్యులు, పెయింటర్ షాప్ యజమాన్యులు పాల్గొన్నారు

సూర్యాపేట వార్త

# పంచాయతీ కార్యదర్శుల శిక్షణ విజయవంతం

*సూర్యాపేట టౌన్ మే 07, ప్రభాతవార్త:*

భారత ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదులు, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు మరియు పెన్షన్ల మంత్రిత్వ శాఖ (డి ఎ ఆర్ పి జి), డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ సహకారంతో, తెలంగాణ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ భాగస్వామ్యంతో నల్గొండ ప్రాంతీయ శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఖిగ్రామసభకు సమాచార హక్కు మరియు సామర్థ్య నిర్మాణంపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ఖి ద్వారా పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా కె. యాదగిరి రెవెన్యూ మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. రాంబాబు హాజరయ్యారు మరియు శిక్షణను సూర్యాపేట డివిజనల్ పంచాయతీ అధికారి కె. నారాయణ రెడ్డి, నేరేడుచెర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి. సోమసుందర్ రెడ్డి, తిరుమలగిరి మండల పంచాయతీ అధికారి శ్రీ భీమ్ సింగ్ సమన్వయం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామసభ పాత్ర, మెరుగైన స్థానిక పాలన కోసం భాగస్వామ్య పాలనను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం మరియు స్వచ్ఛందంగా సమాచారాన్ని బహిర్గతం చేయడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక బృందాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయంతో గ్రామసభలను బలోపేతం చేయడం, మహిళా అనుకూల గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత మరియు పిల్లల రక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడింది. ఈకార్యక్రమం యొక్క మొదటి రోజున,




గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామసభ సమాచార హక్కు చట్టం వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అలాగే, భాగస్వామ్య పాలన యొక్క ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామ సభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర, వివిధ విభాగాలు, స్వయం సహాయక బృందాలు మరియు స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకునే వ్యూహాలు గురించి చర్చించారు. తరువాత, మహిళా గ్రామ సకల ద్వారా మహిళలు మరియు బాలలకు అనుకూలమైన గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కార్యక్రమం యొక్క రెండవ రోజు, పంచాయతీ కార్యదర్శి ప్రజా ప్రతినిధులకు సమాచార భాగస్వామిగా ఎలా ఉండగలరు, . మధ్యాహ్నం, నిపుణులు పిల్లల హక్కులపై అవగాహన కల్పించారు. చివరగా, పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు మరియు సవాళ్లపై చర్చ జరిగింది. సూర్యాపేట జిల్లా నుండి 35 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తూకంలో తేడా లేకుండా చూడాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

కొనుగోలు కేంద్రాలలో కాంటా వేసేటప్పుడు తూకంలో తేడా రాకుండా జాగ్రత్తగా కాంటా వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆదేశించారు. బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే చివ్వేంల మండలం వట్టి ఖమ్మం పహాడ్1, వాల్యతండా, అక్కలదేవి గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వడ్లలో తాలు, చెత్త చేదారం లేకుండా ధాన్యం శుభ్రపర్చిన తదుపరి కాంటా వేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు. రికార్డులు పరిశీలించి ఇప్పటి వరకు వట్టి ఖమ్మం పహాడ్ 1 నుంచి 16584 క్వింటాలు, వాల్యతండా నుండి 17505 క్వింటాలు, అక్కలదేవిగూడెం నుండి 5574 క్వింటాలు కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకి తరలించటం జరిగిందని తెలిపారు. వాల్యతండా కొనుగోలు



కేంద్రంలో కాంటా వేస్తున్న ధాన్యం పరిశీలించి రైతులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సి సి వెంకన్న, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు శిరీష, మల్లీశ్వరి, శైలజ, ప్రియాంక, గుర్వమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వం లక్ష్యం

*నాగారం మే 07 ప్రభాతవార్త,*

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష ్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుండి 20 లక్షల వ్యయంతో మంజూరైన నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడము కోసమే ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదవారికి న్యాయం జరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే కు పలు సమస్యలు విన్నవించుకోగా ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న ఎస్సారెస్పీ కాలువ చుట్టూ కంచె ఏర్పాటు చేస్తా అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈఈ బాబూరావు, ఎంపిడిఓ మారయ్య, గిర్దావరి అల్లాద్దీన్, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య, బుచ్చిబాబు, కడియం పరమేష్, నరసింహా రెడ్డి, మొల్కపరి పుల్లయ్య, అశోక్ రెడ్డి, మామిడి పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ , సురేష్, ఉ ప్పాలయ్య , శ్రీకాంత్, నర్సయ్య, లింగయ్య, అవిలయ్య, సాయి, మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి మాత జన్మదిన వేడుకలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



పార్వతి దేవి అంశయైన శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సోను శుక్ల మూలవిరాట్ శ్రీ వాసవి మాతకు, శ్రీ గణపతి, శ్రీ నగేశ్వర స్వామి, వాసవి మాత ఉత్సవ విగ్రహం కు 108 కలశములచే పంచామృత అభిషేకం నిర్వహించారు. వాసవి మాత జన్మదిన సందర్భంగా 102 ఆర్యవైశ్య గోత్రీకులచే ప్రత్యేక కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత పారాయణం, శ్రీ లలిత మాత పారాయణాన్ని భక్తులు సామూహికంగా నిర్వహించగా దేవాలయ అర్చకులు గణపతి పూజ పుణ్యాహవాచనం మంటపారాధన తదితర పూజలు నిర్వహించారు. 102 ప్రసాదాలు, 102 మంగళహారతులతో అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు సింగరీ కొండ సురేందర్ ఈగ వెంకటేశ్వర్లు కోశాధికారి పోలా రాధాకృష్ణ కమిటీ సభ్యులు సింగిరి కొండ రవీందర్, మీలా వాసుదేవరావు తోట శ్యాం ప్రసాద్ గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, ఈగ రామయ్య, పాలవరపు రామమూర్తి, చిలుకల శ్రీనివాస్, భక్తులు బిక్కు మల్ల కృష్ణ, పబ్బతి వేణుమాధవ్ బచ్చు పురుషోత్తం, మిట్టపల్లి రమేష్ స్వాతి, గుండా ప్రేమలత, గుండా సుధా మాధురి, జ్యోతి, తేడ్ల పల్లవి, తోట కమల, మిట్టపల్లి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల భీముడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి.

*తుంగతుర్తి . మే 7. ప్రభాతవార్త*



భీముడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి అని ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మే 9న జరిగే భీమిరెడ్డి నరసింహారెడ్డి 17 వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని అన్నారు. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి చిన్న వయసులోనే భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా ఎర్ర జెండాను చేతపట్టుకొని పేద ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన కమ్యూనిస్టు నాయకుల్లో భీమిరెడ్డి నరసింహారెడ్డి అగ్ర గన్యుడు అని అన్నారు. నాగారం నుంచి రెండుసార్లు శాసనసభ్యులు మిర్యాలగూడ పార్లమెంటు నుంచి మూడుసార్లు పార్లమెంటు సభ్యులుగా ప్రజలు గెలిపించాలని అన్నారు. తుంగతుర్తి లో జరిగే స్థూపావిష్కరణ సభకు ఎం సి పి ఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మ ద్ది కాయల అశోక్ ఓంకార్, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ,మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల మంజుల సామేలు ,తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ,తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు తో పాటు వామపక్ష పార్టీల నాయకులు హాజరవుతారని అన్నారు. బి ఎన్ అభిమానులు సహచరులు బహుజన మేధావులు ఈ రూప ఆవిష్కరణ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .ఆయనతోపాటు షేక్ నజీర్ పాల్గొన్నారు.

## రోడ్లపై బండ్లను తొలగిస్తున్న అధికారులు

*. తిరుమలగిరి మే 7 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ట్రాఫిక్కు అంతరాయం కలగజేస్తున్న రోడ్లపై తోపుడుబండ్లను బుధవారం నాడు నాగారం సిఐ ని.రఘు వీర్ రెడ్డి, ఆధ్వర్యంలో బండ్లను తొలగించడం జరిగింది టాపిక్కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తోపుడుబండ్లను రోడ్లపై పెట్టరాదని ముందస్తుగా సూచనలు ఇచ్చి బుధవారం నాడు తీయడం జరిగిందని వారు చెప్పారు ఆయన వెంట తిరుమలగిరి మండల ఎమ్మార్వో బి. హరి ప్రసాద్ , తిరుమలగిరి ఎస్సై సిహెచ్. వెంకటేశ్వర్లు తిరుమలగిరి మున్సిపాలిటీ శానిటైజేషన్ అధికారి శోభ , మరియు సిబ్బందితో పాటు పోలీస్ స్పెషల్ పార్టీ కలిసి సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ గా తిరుమలగిరి ఎక్స్ రోడ్ సమీపంలో సూర్యాపేట, జనగాం రోడ్డుపై మరియు తొర్రూరు వలిగొండ రోడ్డుపై అక్రమంగా ఆక్రమించుకొని ట్రాఫిక్ కు అంతరాయం ఉన్నటువంటి తోపుడు బండ్లు, షాపులను మరియు మొదలగునవి తొలగించడం జరిగింది. వాల్ చెప్పారు రోడ్డుకు అంతరాయం కలిగిస్తే ఎంతటి వారిని ఉపేక్షి ంచేది లేదని ఆయన చెప్పారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

*నూతనకల్.. మే 07 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లంచెర్ల వీరయ్య కళ్లెంచర్ల లింగయ్యలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్నా లింగయ్య బోల్క గంగయ్య ఉప్పల మల్లయ్య శ్రీశైలం సతీష్ ఉప్పుల వీరు యాదవ్ గణేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు



## భారత ఆర్మీకి బిజెపి సంఘీభావ వేడుకలు

చౌటుప్పల్, మే 7 ప్రభాతవార్త

పహల్గాం ఉగ్రవాదుల దాడిలో 26 మంది హిందూ పర్యాటకును హతమార్చిన పాకిస్థాన్ తీవ్రవాద సంస్థదలపై భారత ఆర్మీ దాడి చేసి పాకిస్తాన్‌లోని 8 ఉగ్రవాద శిబిరాలపై దాడి చేయడం అభినందనీయమని, భారత ఆర్మీకి సంఘీభావంగా బుధవారం బిజెపి శ్రేణులు బాణా సంచాలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ సారథ్యంలో దేశం కోసం అనేక సహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ఎలాంటి అల్లర్లు లేకుండా అమలు చేసి సఫలీకృతులైనారన్నారు. పహల్గాం దాడిని సమర్ధవంతంగా భారత ఆర్మీ తిప్పి కొట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కె.అశోక్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, రామనగోని శంకరయ్య, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, బత్తుల



జంగయ్యగౌడ్, ఊడుగు యాదయ్య, చినుకని మల్లేశం, ఊడుగు వెంకటేశం, మునుగాల తిరుపతిరెడ్డి, మన్నె ప్రతాప్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, ఉప్పు ఆంజనేయులు, పోలోజు భాస్కరాచారి, జాల మల్లేశం, పిసాటి దామోదర్‌రెడ్డి, తాటి శ్రీనివాస్, సత్తయ్య, సప్పిడి లింగారెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరీ జయంతి వేడుకలు

చౌటుప్పల్, మే 7 ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల ఆరాద్య దైవమౌన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అమ్మవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలే అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, ఉప్పల కృష్ణగుప్తా, కేదారినాథ్, గజ్జెల భాస్కర్‌గుప్తా, వీరమల్ల సత్యనారాయణ, ఈశ్వర్, సముద్రాల సత్యనారాయణ, ఇడుకుళ్ల అశోక్,



దాచెపల్లి నాగమణి, దీపిక, శ్రీదేవి, శైలజ, రమాదేవి, లక్ష్మీ, యమున, శోభ, నిఖిత, వాణి, వసంత, సునిత, కరుణ, నాగరాణి, పెద్ది స్వాతి, ఆలయ అర్చకులు పెద్ది సుధాకర్‌శర్మ, కిషోర్‌శర్మ తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

త్రిపురారం. ప్రభాతవార్త:



మండలంలోని మాతూర్ ఫీడర్ 33 కెవి లైన్ కు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు తీసుకునే చర్య నిమిత్తం ఈ నెల 8న ( గురువారం) ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయ నున్నట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ 220/132//33 కే వీ సబ్ స్టేషన్ నుండి మాటూర్ కు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ లైన్ లకు తరచూ ఏర్పడుతున్న అంతరాయాలను తొలగించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న తాత్కాలిక మరమత్తు పనుల్లో భాగంగా చెట్ల కొమ్మల తొలగింపు చేస్తున్నందున తాత్కాలికంగా నిలిపివేస్తున్న విద్యుత్ సరఫరా వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలన్నారు.

## ధాన్యం దిగుమతులు వేగవంతం చేయాలి

### సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త

ఐకేపీ కేంద్రాల నుంచి వస్తున్న ధా న్యం దిగుమతులను మిల్లర్లు వేగవంతం చేయాలని మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్ కోరారు. ధాన్యం దిగుమతుల వేగవంతంపై బుధవారం ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ తో కలిసి రైస్ మిల్లర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పీ ఏ సీ ఎస్ కేంద్రాల నుండి మిల్లులకు వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, అదేవిదంగా రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డీ సీ ఎస్ ఒ వెంకటేష్, మిల్లర్స్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్. బోగవెల్లి వెంకటరమణ చౌదరి. తహసీల్దార్ సంతోష్ కిరణ్ పాల్గొన్నారు.



## కోరికలు తీర్చే కళ్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి

### జాతర పోస్టర్లు విడుదల చేసిన కుందూరు జానారెడ్డి



దామరచర్ల, మే 7 ప్రభాతవార్త

గిరిజనుల ఆరాధ్య దైవం, కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి కళ్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి అని అన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి. బుధవారం దామరచర్ల మండలంలోని కళ్లేపల్లి దేవాలయం ప్రాంగణం వద్ద జాతర వాల్ పోస్టర్లను నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెండేళ్లకోసారి బంగారు మైసమ్మ తల్లి జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున గిరిజనులు, గిరిజనేతరులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ తమ చిన్నతనం నుండి కళ్లేపల్లి మైసమ్మ దేవాలయాన్ని దర్శిస్తూ ఉంటామన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే దేవతగా, తెలుగు రాష్ట్రాల ప్రజల విశ్వాసాన్ని చురగున్న కళ్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవస్థానాన్ని ఇప్పటికే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక నిధులు కేటాయించి సకల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ సందర్భంగా నాయకులను ఆలయ కమిటీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధీరావత్ దస్రు నాయక్, ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ మాలోతు జనార్ధన్ నాయక్, ధీరవత్ వెంకటేశ్వర్లు, నెహ్రూ నాయక్, రామ్మోహన్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా లచ్చిరాం నాయక్ వర్ధంతి

హాలియా, ప్రభాతవార్త, మే 7:



దివంగత నేత స్వర్గీయ ఆంగోతు లచ్చిరాం నాయక్ 9వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హా లియా ప్రధాన సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ తన జీవితకాలమంతా గిరిజన సంప్రదాయ సంస్కృతుల రక్షణకి పాటుపడిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కుందూరు వెంకటరెడ్డి, హాలియా అర్బన్ పార్టీ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, చెరువుపల్లి ముత్యాలు, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, కాకునూరి చిన్న నారాయణ, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు సభావత్ పాండు నాయక్, రామావత్ నాగేందర్ నాయక్, రమావత్ సర్దార్ నాయక్, బానోతు సక్రు నాయక్, ముని నాయక్, మోతిలాల్ నాయక, లాయర్ శేఖర్, వడ్త్యా రాములు నాయక్, బన్సీలాల్ నాయక్, సైదా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టును తనిఖీ చేసిన మార్కెట్ చైర్మన్ వెంకటయ్య

చౌటుప్పల్, మే 7 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్‌పోస్టును బుధవారం మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టులోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ తదితరులున్నారు.

## వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చౌటుప్పల్, మే 7 ప్రభాతవార్త

వ్యవసాయ కార్మికుల సంక్షేమం నిరంతరం పాటుపడుతున్నామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా అన్నారు. రొడ్డ అంజయ్య 3వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 12న చౌటుప్పల్‌లో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటికీ అనేక మంది వ్యవసాయ కూలీలు గ్రామీణ పేదలు గుంట భూమి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలన్నారు. అనంతరం పెద్దకొండూరు, చిన్నకొండూరు గ్రామాల్లోని ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. గంగదేవి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బోయ యాదయ్య, నూనె సాలయ్య, రాపలు పద్మ, మీసాల శ్రీనివాస్, చింతల సుదర్శన్, యాట ముత్యాలు, జంగం అంజయ్య, గువ్వల చంద్రయ్య, కొండ రమేష్, ఉపాధి కూలీలు సలయ్య, చింతల సుదర్శన్, రామణారెడ్డి, తిరుమల్‌రెడ్డి, సంజీవ లక్ష్మయ్య, యశోద, రమణమ్మ, నిర్మల, సుగుణ, శంకరమ్మ, ఈశ్వరమ్మ, అనిత, లావణ్య, నర్సింహా, ముత్తయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, పాపయ్య, బుచ్చయ్య తదితరులున్నారు.

## కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభ ను జయప్రదం చేయండి.

**ఎంసి పి ఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి**

*.శాయంపేట,మే 7,(ప్రభాతవార్త)*



తెలంగాణ సాయుధ పోరాటయోధులు, మాజీ శాసనసభ్యులు దివంగత మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా బుధవారం శాయంపేట మండలం ప్రగతిసింగారం గ్రామంలో కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. 2025 మే 12న వరంగల్ జిల్లా మచ్చాపూర్ లోని కామ్రేడ్ ఓంకార్ 125 అడుగుల భారీ స్మారక స్తూపం పునః ప్రారంభిస్తూన్న సందర్భంగా కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభలను విజయవంతం చేయాలని ఎం సిపిఐ (యు) పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హంస రెడ్డి మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, పీడత ప్రజల ప్రియతమ నేత, అసెంబ్లీ టైగర్, మృత్యుంజయుడు, ఏం సిపిఐ(యు) వ్యవస్థాపకులు, కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ ప్రజల మన్ననలు పొంది గెలిచారని, ప్రజా సెవకే తన జీవితాన్ని అంకితం చేశారని వెల్లడించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటన్ని ముందు వరుసలో ఉండి నడిపించిన మహోన్నతమైన మంచి కమ్యూనిస్టు అని పేర్కొన్నారు. అలుపెరుగని విరామమెరుగని, విరోచిత పోరాటాలు చేశారని, అందరికీ ఆదర్శనీయమైనదని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నీల రవీందర్, మండల నాయకులు ఎండి ఉస్మాన్, పెంట తిరుపతి, కూసం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుంటను ఆక్రమించిన వారిపై కేసు

*కొడిమ్యాల, ప్రభాతవార్త:*

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో గల బూరుగుకుంటను సబ్బనవేని వనిత భర్త అంజయ్య ఇద్దరు కలిసి కుంటను ఆక్రమించి మత్తడి ధ్వంసం చేశారని, నీటిపారుదలను ఆపివేశారని నీటిపారుదల శాఖ ఏఈఈ గంట రాజేష్ కన్నా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫిర్యాదు మేరకు వారిపై కొడిమ్యాల ఎస్ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## కుంభకోణాలకు అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

*మే 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:బుధవారం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత !! మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూనిధులు, ఆర్థిక స్థితి బాగాలేదంటూనే కాంగ్రెస్ నాయకులు కుంభకోణాలకు, అవినీతికి పాల్పడుతున్నారు. అన్ని శాఖల్లో అవినీతికి పాల్పడుతూ... నేడు అన్నదాతలను కాంగ్రెస్ మోసం చేస్తోంది. రైతు పండించిన పంటల అమ్మకాల్లోనూ అవినీతికి పాల్పడుతూ... నష్టాల్లో కూరుకుపోయిన రైతులు గాలి మాటలు... చేతి వాటాలు...గాలిలో వచ్చారు... ఏసీల్లో రివ్యూలు పెట్టారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోల్లు బ్రహ్మాండంగా జరుగుతున్నాయన్నారు... కానీ గ్రేడింగ్ మిషన్లు, టార్పాలిన్లు, మ్యాచర్ మిషిన్లు, కాంటా మిషన్ల కొనుగోళ్లకు సంబంధించిన టెండర్లను తెలంగాణ ఆగ్రోస్ కార్పొరేషన్ ఇప్పుడు పిలిచింది...కాంగ్రెస్ మంత్రులు గాలిలో తిరుగుతూ గాలి మాటలు చెబుతున్నారు...ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడు తున్నది. ప్రభుత్వం నిరక్ష ్యంల్ల వల్ల రైతులు కల్లాల వద్ద పడిగాపులు కాస్తూన్నారు. ధాన్యం కొనుగోలు పరికరాల టెండర్లలలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు కుంభకోణాలకు పాల్పడుతున్నారు. కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామని చెప్పుకునే ప్రభుత్వం అందుకు సంబంధించిన పరికరాల కొనుగోలు టెండర్లను ఆలస్యంగా ప్రారంభించడమే కాకుండా అవినీతికి పాల్పడుతున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద ఇతర రాష్ట్రాల ధాన్యం దిగుమతి జరుగుతుంది...బోనస్ కోసం ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యాన్ని తీసుకువస్తూ ప్రభుత్వానికి అమ్ముతున్నారు..రైతులకు బోనస్ ఎగువేత కోసం కొనుగోలు ప్రక్రియను ఆలస్యం చేస్తూన్నారు. రైతులకు అన్యాయం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారు. సిసిఐ పత్తికొనుగోలులో జరిగిన అక్రమాల పైన స్థానిక ఎమ్మెల్యే లు మంత్రులు ఎందుకు స్పందించడం లేదు ఇందులో మీ హ్నాస్త ఉన్నట్లు భావించవచ్చునా..? సీసీఐ పత్తికొనుగోలులో జరిగిన మూడు వేల కోట్ల కుంభకోణం పైన రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది. ధాన్యం కొనుగోలులో రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.

## భూ సమస్యను పరిష్కరించడమే లక్ష్యం

**అదనపు కలెక్టర్ వీరారెడ్డి.**

*ఆత్మకూరు(ఎం) మే 7 ప్రభాతవార్త:*

భూ సమస్యలను పరిష్కరించడంమే లక్ష ్యంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వీరారెడ్డి అన్నారు. భూభారతి చట్టం అమలు నేపథ్యంలో జిల్లాలో పైలట్ మండలం ఆత్మకూర్(ఎం)లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా మూడవ రోజు బుధవారం పల్లెర్ల, సింగారం గ్రామాలలో సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి రెండు గ్రామాలలో సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుదారులతో అదనపు కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలపై అవగాహన వస్తుందన్నారు. మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈనెల 15వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ఉంటాయని, భూ సమస్యలు ఉన్నవారు సదస్సులలో పాల్గొని దరఖాస్తులను సమర్పించాలన్నారు. గతంలో ప్రజలు తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం గ్రామాల్లోకి అధికారులే వచ్చి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారన్నారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ల మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, సాదా బైనామా, హద్దుల నిర్ధారణ తదితర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి నిర్దేశిత కడువులోపు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడవరోజు జరిగిన రెవెన్యూ సదస్సులో పల్లెర్లలో 16, సింగారంలో 02 దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం తాసిల్దార్ వెంకట్ రెడ్డి, ఇన్చార్జి తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ సఫియొద్దీన్, ఆర్ఐ మల్లికార్జున్ రావు, పాండు, సర్వే స్వప్న, తాజా మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయమూర్తులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి

**న్యాయమూర్తులుగా ఎన్నికైన వారికి వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ లో సన్మానంబార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ పులి సత్యనారాయణ**

*మే 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



నానాటికి పెరుగుతున్న నేరాలు, మోసాల సమాజంలో న్యాయమూర్తులు సామాజిక దృక్పథంతో ఉండాలని, త్వరితగతిన విచారణ పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్, పులి సత్యనారాయణ లు అన్నారు. ఇటీవల వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి న్యాయమూర్తులుగా ఎన్నికైన గంగిశెట్టి ప్రసీద, ధారా సాయి మేఘన, అంబటి ప్రణీత లకు వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో వారికి అభినందలు తెలిపి శాలువాలతో సత్కరించి మెమంటోలు ఇచ్చి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిపై మక్కువతో ఎంతో కష్టపడి చిన్న వయసులోనే జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎన్నికవడం గొప్ప విషయమని, దేశంలోనే వరంగల్ బార్ న్యాయవాదులకు ఘనమైన చరిత్ర ఉందని, ఇక్కడ పని చేసిన ఎందరో న్యాయవాదులు, న్యాయమూర్తులు ఉన్నత శిఖరాలకు ఎదిగారని అలాంటి చరిత్రను నూతనంగా ఎదిగిన న్యాయవాదులు నిలబెట్టాలని, బాధితులకు అండగా త్వరితగతిన న్యాయమూర్తుల తీర్పులు ఉండాలని సూచించారు. ఎందరో త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణ ఏర్పడడం వల్లనే తెలంగాణలో న్యాయమూర్తులుగా ఎన్నికయ్యే అవకాశాలు వస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రాంతం నుండి ఎక్కువగా న్యాయమూర్తులుగా ఎన్నికవడం కోసం నూతనంగా ఎన్నికైన న్యాయవామూర్తులు వారి వంతు సహకారం అందివ్వాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన న్యాయమూర్తులు మాట్లాడుతూ బార్, బెంచి సంబంధాలను స్నేహపూర్వకంగా నిర్వహించి సీనియర్ న్యాయవాదులు సూచనలను పాటించి వరంగల్ ఖ్యాతిని నిలబెట్టి బాధితులకు అండగా తీర్పులు వచ్చేవిధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు డి రమాకాంత్, కొత్త రవి, బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శశిరేఖ, సీనియర్ న్యాయవాదులు అంబరీష్ రావు, కె నరసింహరావు, చిల్ల రాజేంద్ర ప్రసాద్, ఐత ప్రసాద్, వొద్దిరాజు గణేష్, గుడిమల్ల రవి కుమార్, ఆశీర్వాదం, లడె రమేష్, సిరిమల్ల అరుణ, మంగినపల్లి సదాశివుడు, సాంబశివరావు, వొద్దిరాజు వెంకటేశ్వరరావు, నాగేంద్ర చారి, రామగోని నరసింగరావు, ఇజ్జగిరి సురేష్, పూస శ్రీనివాస్, కె వి కె గుప్త, గునిగంటి శ్రీనివాస్, అల్లం నాగరాజు, మైదం జైపాల్, ముసిపట్ల శ్రీధర్, వెంకటేష్, స్వాతి, తోట అరుణ, వేద కుమారి, సునీల్, చింతా నిఖిల్, శివకుమార్ యాదవ్, సాయిని నరేందర్, రాచకొండ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదల పాలిట ఒక వరం

*నూతనకల్..మే07 ప్రభాతవార్త..*

సీఎం సహాయనిధి పేదల పాలిట ఒక వరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశానుసారం సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల పరిధిలోని మార్చిన పెల్లి గ్రామానికి చెందిన ఉప్పుల ఐలయ్య గుగులో బీమా నాయక్ లకు. చెక్కును అందజేసి మాట్లాడారు. అనుకోని ప్రమాదాలకు గురైన, అనారోగ్యానికి గురైన నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక గొప్ప వరము అని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు ములకలపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

*.నూతనకల్..మే 07 ప్రభాతవార్త*

..ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలోని పాలేరు వాగుపై 3.48 కోట్ల వ్యయంతో నిర్మించే చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఈ చెక్ డ్యామ్ ల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరగడంతోపాటు రైతులకు వ్యవసాయానికి కావలసిన సాగునీరు అందుతుందని దానితో రైతుల పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు.అనంతరం ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ అహింస పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం తేవడం జరిగిందని అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు అమలు పరచడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్



రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,డిసిసి ప్రధాన కార్యదర్శి గుగులోత్ కృష్ణా నాయక్,జై భీమ్ మండల కోఆర్డినేటర్ నకిరేకంటి మధు, నాయకులు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్,మర్రు ప్రసాదరావు,కొంపెల్లి మల్లారెడ్డి,వల్లమళ్ల జయాకర్,పచ్చిపాల సుమతి వెంకన్న యాదవ్,దరిపెల్లి వీరన్న, ఇరుగు కిరణ్ కుమార్, రామచంద్రరావు,కనకటి పల్ల వెంకన్న, బండపల్లి సాగర్ కొరివి గంగయ్య,సజ్జన్ నాయక్,పగిల్ల అశోక్ రెడ్డి,శంకర్ నాయక్,దామోదర్ నాయక్, దేవరకొండ సాయి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

## మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు

## చేయాలి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

అధికారులందరు సమన్వయము చేసుకుంటూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ ను నిర్ములించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలిమినేషన్ అండ్ ఏరాడిక్షన్ ఆఫ్ చైల్డ్ అండ్ ఆడాలసెంట్ లేబర్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలని పనులలో పెట్టుకుంటే యజమానులపై కేస్ తో పాటు జరిమానా వేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు.వచ్చే 15 రోజులలో తహసీల్దార్ లు, ఎంపిడిఓ లతో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.ఇటుక బట్టీలు, ఫ్యాక్టరీలలో, దుకాణాలలో ఉన్న బాల కార్మికుల్ని గుర్తించాలని అలాగే మున్సిపల్ కమిషనర్లు ట్రేడ్ లైసెన్స్, టాక్స్ వసూలు, శానిటేషన్ చేసేటప్పుడు దుకాణాలలో బాల కార్మికులని గుర్తించాలని, గ్రామాలలో పంచాయతీ సిబ్బంది మహిళ సంఘాలు, అంగన్వాడీ టీచర్లు ద్వారా గుర్తించి మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కి వివరాలు తెలిపితే బాల కార్మికుల్ని బడిలో చేర్పించి, వారికీ హాస్టల్ వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.వ్యవసాయ శాఖ సిబ్బంది తల్లి దండ్రులకి పిల్లలను వ్యవసాయ పనులకి తీసుకెళ్లకుండా అవగాహన కల్పించి బడిలోచదువుకునేలా ప్రోత్సాహించాలని అన్నారు.ఆపరేషన్ ముష్కాన్, స్మైల్ నిర్వహించినప్పుడు గుర్తించిన పిల్లలను వైద్య ఆరోగ్య శాఖ కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో ధైర్యం నింపి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ వారు ద్వారా పునరావాసం కల్పించాలని తెలిపారు.ఇటుకబట్టీల వారు ఫ్యాక్టరీ చట్టం ప్రకారం కార్మిక శాఖ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కార్మికులు ఎంత మంది ఉన్నారు, ఆయా ప్రాంతాలు,వయస్సు లకి సంబందించిన వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేకపోతే తనిఖీ లు చేపట్టలని, బొగ్గు బట్టిలపై అటవీ శాఖ అధికారులు తనిఖీలు చేయాలని సూచించారు.సంచార జాతులకి సంబందించిన వారి పిల్లలను, ఇటుక బట్టి లకి వారి చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు నుండి రేషన్ ఇప్పించాలని, 518 సం. ల పిల్లలను వెల్ఫేర్ హాస్టల్స్ లో చేర్పించాలని సూచించారు.ఆపరేషన్ ముష్కాన్ జూలై లో నిర్వహించే ముందు జూన్ లో మరోసారి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని అన్నారు.బాల కార్మికులు,మానవ అక్రమ రవాణా లాంటివి జిల్లాలో తీవ్రమైన విషయాలుగా పరిగణించి అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ సూర్యాపేట జిల్లా ను బాల కార్మికులు లేని జిల్లాగా చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ఎ ద్వారా చదువుకోవటం పిల్లల ప్రాథమిక హక్కు అని బడి ఈడు పిల్లలని బడిలో ఆడుతూ పాడుతూ చదువుకునేలా జీవితంలో ఉన్నత స్థితికి చేరుకునేలా ప్రోత్సాహించాల్సిన భాద్యత ప్రతి అధికారిపై ఉందని తెలిపారు.అన్ని శాఖల జిల్లా అధికారులు అలాగే ప్రభుత్వ ఉద్యోగులు వారి పని వేళలో గాని ఇతర సమయములలో గాని ఎవరైనా బాల కార్మికులను గుర్తించినచో వెంటనే స్పందించి కంప్లైంట్ చేయడము లేదా 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కి సమాచారం ఇచ్చి బాల కార్మిక నిర్ములనలో పాల్గొంటాము అని ప్రతిజ్ఞ చేయాలని, అట్టి ప్రతిజ్ఞ ను పాటించాలని అన్నారు. డిజిటల్ మీడియా మరియు సోషల్ మీడియా ద్వారా జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తం లో ప్రచారం నిర్వహించాలని సూచించారు.సహాయ కార్మిక కమీషనర్ అరుణ మాట్లాడుతూ చైల్డ్ అండ్ అడాలసెంట్ లేబర్ (అరికట్టడం మరియు నియంత్రణ) చట్టం 1986 సవరణ చట్టం 2016 ప్రకారం సెక్షన్ 3 మరియు సెక్షన్ 3 (ఏ) ప్రకారము 14 సంవత్సారాల లోపు పిల్లలను పనిలో పెట్టు కోకుండా ఆర్ టి ఈ ఆక్ట్ 2009 ప్రకారము నిర్బంధ ఉచిత విద్య అందించాలని అలాగే 14 నుండి 18 సంవత్సారాల లోపు పిల్లలను ఎటువంటి ప్రమాదకర వృత్తులలో పనులలో లేదా తయారీ పనులలో నియమించి కూడదని నియమించినచొ సెక్షన్ సి ఎల్ పి ఆర్1986 మరియు 2016 సెక్షన్ 14 అండ్ సెక్షన్



14 (ఏ) ప్రకారము కనిష్టముగా 1 సంవత్సరము వరకు గరిష్టముగా (3) సంవత్సరముల వరకు జైలు శిక్ష మరియు 10,000 నుండి 50,000 ల రూపాయల వరకు జరిమానాతో పాటు ఈ రెండిటిని కూడా విధించవచ్చు అని అన్నారు.డిస్ట్రిక్ట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రవి కుమార్ మాట్లాడుతూ 2023 ,2024 సంవత్సరములో ఆపరేషన్ స్మైల్ అండ్ ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా మొత్తం చైల్డ్ అండ్ అడాలసెంట్ లేబర్ 197 మందిని రెస్క్యూ చేసి రీహాబిలిటేషన్ చేయడం జరిగిందని తెలిపారు.నాన్ మస్టర్ రోల్ (యన్ యం ఆర్ ) కార్మికులకు ప్రభుత్వ శాఖ లో కాంట్రాక్టు బేసిక్, అవుట్ సోర్సింగ్ లో పని చేస్తున్న వారికి కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకి ఒక్కసారి వేతనం స్టీరికరించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. రోజుకి కనీసం అన్ స్కిల్డ్ కార్మికులకు 513,సెమీ స్కిల్డ్ కార్మికులకు 606,స్కిల్డ్ కార్మికులకు 743 రూపాయలు కనీస వేతనం కింద ధరలను స్టీరికరించాల్సి ఉందని ఈ వేతన ధరలు ఒకటి ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2026 వరకుఅమలులో ఉంటాయని ఈ వేతన ధరలు అందరు అధికారులు తమ పరిధిలో అమలు చేయాలని తెలిపారు.ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు,డిపిఓ యాదయ్య, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ రమణ రావు,డి ఎం హెచ్ ఓ కోటాచలం, ఇండస్ట్రీస్ జి యం సీతారాం నాయక్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మెప్మా పిడి రేణుక, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్,టి ఎస్ ట్రాన్స్ కోఅధికారులు,సి సెక్షన్ సూపర్టిడెంట్ శ్రీనివాసరాజు, కార్మిక శాఖ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే భూభారతి లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

*నకిరేకల్ .ప్రభాతవార్త .మే0 7*



బుధవారం నకరికల్లు మండలం చందంపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రాష్ట్రప్రభుత్వం పైలెట్ మండలం నకిరేకల్ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల లో దరఖాస్తులు ఇవ్వాలని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గత నెల భూ భారతి చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో అవగాహన సదస్సులను నిర్వహించిన విషయం తెలిసిందే. భూముల సమస్యలపై గతంలో నిర్వహించిన 4 పైలెట్ మండలాలు మినహాయించి ప్రస్తుతం 28 జిల్లాలలో ఒక పైలెట్ మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ఆదేశిఒచడం జరిగింది. ఇందులో భాగంగా ఈ నెల 5 నుండి తిరిగి జిల్లాకు ఒక పైలట్ మండలంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి అక్కడి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నది. నల్గొండ జిల్లాకు సంబంధించి నకిరేకల్ మండలాన్ని పైలట్ మండలంగా తీసుకోగా, ఈ నెల 5 నుండి ఆ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతున్నది. ముందుగా మండల తహసిల్దార్ జమీర్ మాట్లాడుతూ గ్రామంలో అప్పటివరకు 46 దరఖాస్తులు వచ్చాయని చెప్పగా, ఎలాంటి కేసులు వచ్చాయని జిల్లా కలెక్టర్ అడిగారు. పిఓటి ,సాదా బైనామ కు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత అసైన్మెంట్ భూములకు ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని,అయితే అసైన్మెంట్ భూములను అమ్మడం కొనడం చేయకూడదని, 2017 కు ముందు ఏదైనా లావాదేవీలు జరిగినట్లయితే అలాంటి వాటికి దరఖాస్తులు సమర్పిస్తే పరిశీలించడం జరుగుతుందని, రైతు తప్పనిసరిగా మొఖా మీద ఉండి సరైన ఆధారాలు ఉండాలని తెలిపారు. 2017 తర్వాత ఏవైనా లావాదేవీలు జరిగినట్లు ఉంటే అలాంటి వాటిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయదని స్పష్టం చేశారు. సాదా బైనమాకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు ఉండడంవల్ల అలాంటి వాటిని పరిష్కరించేందుకు సమయం పడుతుందని చెప్పారు. ఇలాంటి వాటికి కూడా భూభారతిలో పరిష్కరించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని, ఆర్డీవో కార్యాల .సర్వేయర్ల కొరత కారణంగా భూములకు సంబంధించి సర్వే విషయంలో అనేక వివాదాలు ఉన్నాయని, ప్రభుత్వం లైసెన్స్డ్ సర్వేలను ఇస్తున్నందున సర్వే సమస్యలు తీరిపోతాయని కలెక్టర్ తెలిపారు. నకిరేకల్ మండలాన్ని పైలట్ కింద తీసుకొని భూ భారతిలో సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతున్నదని, అందువల్ల సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె రైత ులతో కోరారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, మండల తహ సిల్దార్ జవీ ఎర్ తదితరులు రెవెన్యూ సదస్సులకు హాజరయ్యారు.

# ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికుల్లాగా పనిచేయాలి

*మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త*

ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పార్టీ బలోపేతానికి పనిచేయాలని టిడిపి జాతీయ పార్టీ క్రమశిక్షణకమిటి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మిర్యాలగూడమండలం తుంగపాడ్ గ్రామంలో పార్టీ పరిశీలకులు మండల వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులుచిలకల వెంకన్నయాదవ్ అధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులుగా అనుముల సైదులు, ఉపాధ్యక్షులుగా సజ్జల వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా ఎస్కె రఫీ, అధికారప్రతినిధిగా చల్లా విజయరామారావు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సజ్జల రామానుజన్‌రెడ్డి,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మచ్చ సైదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండగా సీపీఐ

అనంతగిరి మే 07 ప్రభాత వార్త:

పేద ప్రజలకు అండ ఎర్రజెండా అని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు.పేద ప్రజల సమస్యల పరిష్కారమే సీపీఐ ఎజెండా అని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.సిపిఐ అనంతగిరి 03 వ మండల మహాసభ అనంతగిరి మండల కేంద్రంలో డేగ వీరన్న భానోత్ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ సిపిఐ కార్యాలయం ఎదుట పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.సిపిఐ ఆవిర్భావం నుండి పేద ప్రజలు, కార్మిక, కర్షక, శ్రామిక వర్గాల పక్షాన అనేక ఉద్యమాలను చేపట్టడం జరిగిందన్నారు. భారతదేశ స్వాతంత్రోద్యమ పోరాటంలో పాల్గొన్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని,దున్నేవాడికే భూమి అనే నినాదంతో భూమిలేని నిరుపేదలకు భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో లక్షలాది ఎకరాలు భూములుపంచడం జరిగిందన్నారు. దోపిడీ లేని సమ సమాజ స్థాపన కోసం పార్టీ శ్రేణులు ఉద్యమించాలన్నారు.దేశ సంపద కొంతమంది స్వార్థపరుల చేతుల్లో కాకుండా ప్రజలందరికీ సమానంగా అందాలన్నారు. కమ్యూనిస్టుల





పోరాట ఫలితమే పాలకులు సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా కమ్యూని స్టు ఎజెండాను అమలు చేస్తామని ఎన్నికల తర్వాత వాటిని మరిచిపోయి దేశ సంపద మొత్తం కార్పొరేట్ వర్గాల పెత్తందారులకు దోచిపెడుతూ పేదవారిని విస్మరిస్తున్నారని, యువతకు కేంద్ర బడ్జెట్లో నిధులను కేటా యించకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా చోద్యం చూస్తున్నయని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ రంగానికి కార్మిక రంగానికి బడ్జెట్లో నిధులను తగ్గించడం వలన దేశం ఏ రకంగా అభివృద్ధి చెందుతుందో పాలకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ఈ సంవత్స రం మొత్తం కూడా మహాసభల సంవత్స రం అని పార్టీ 100 సంవత్స రాల ఆవిర్భావ వెళ్ళి ఉత్స వాలతో ముందుకు పోతూ అన్ని స్థాయిలలో మహాసభలను జయ ప్రదం చేసుకొని గత మహాసభల నుండి నేటి మహాసభల వరకు పార్టీ సాధించిన విజయాలు వైఫల్యాలు చర్చించుకుంటామన్నారు. నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించు కొని ప్రజల పక్షాన నిలబడి బలమైన పోరాటాలకు రూపకల్పన చేసుకుని ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు.100 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొనగా15 నూతన మండల కౌన్సి ల్ కమిటీని ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, వీరబాబు నూకల శ్రీను వాకపు పుల్లారెడ్డి, బానోతు కోటేశ్వరరావు, నీరసాని రవి,అనంతగిరి ,మొగలాయి కోట, శాంతినగర్, బొజ్జగూడెం తండా, లక్కవరం, గ్రామాల పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఒక్క రూపాయి కూడా ఇవ్వక్కర్లేదు : జిల్లా కలెక్టర్

## ఐకెపి సెంటర్లో ఆకస్మిక తనిఖీ,సిబ్బందిపై ఆగ్రహం

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 7

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని లారీలలో మిల్లులకు తరలించే సమయంలో రైతులు ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వాల్సి న అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. రైతుల నుండి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అకాల వర్షం వల్ల ధాన్యం తడిచిపోకుండా తక్షణమే కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా,నార్కెట్ పల్లి మండలం ,శాపల్లి శివారులో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇక్కడ లారీల సమస్య వల్ల ధాన్యం తరలించకపోవడంతో మంగళవారం రాత్రి కురిసిన వర్షం వల్ల దాన్యం తడిచిందని తెలుసుకొని జిల్లా కలెక్టర్ ఈ కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలించారు.కొనుగోలు కేంద్రానికి



లారీలు ఈ వారంలో ఎప్పుడు వచ్చాయని ?ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ నెల రెండు, ఐదో తేదీలలో లారీలు వచ్చాయని నిర్వాహకులు తెలుపగా,కాగా ఈనెల 2న, తిరిగి 5న కేంద్రం నుండి లారీలు ధాన్యాన్ని తరలించగా ఆ వివరాలు రికార్డులో పొందుపరచకపోవడంపై ఆమె వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ లారీలు వస్తున్నాయని,లారీల సంఖ్య పెంచాలని రైతులు కోరగా బుధవారం నుండి ప్రతి రోజు రెండు లారీలు కేంద్రం నుండి ధాన్యాన్ని తరలించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.రైతులు ప్రతి బస్తాకు నాలుగు రూపాయలు చొప్పున లారీలో తరలించే ముందు తీసుకుంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఎవరు ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సి న అవసరం లేదని, ఒకవేళ ఆలా ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు.తహసిల్దారు తన ఫోన్ నెంబర్ను సెంటర్ ఇన్చార్జికి ఇవ్వాలని, ఏవైనా సమస్యలు వస్తే రైతులు, నిర్వాహకులు తహసిల్దార్ కు ఫోన్ ద్వారా తెలియజేయాలని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యం తేమను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీలకు పంపించాలని, మొత్తం కుప్పలన్నీ ఒకేసారి పంపించాలన్న ఉద్దేశంతో ఆగకుండా, ఒక లారీలో ఎంతవరకు ధాన్యం పంపడానికి అవకాశం ఉంటే అంతవరకు పంపించాలని ,తక్కిన ధాన్యాన్ని తర్వాత లారీలో పంపించాలని చెప్పారు. రికార్డులు సరిగా నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్ ,ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్,తహసిల్దార్ వెంకటేశ్వర్ రావ్, తదితరులు ఉన్నారు .

# ఉగ్రవాదుల స్థావరాలపై దాడుల నేపథ్యంలో విజయోత్సవాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 7

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ప్రకృతిని ఆస్వాదించడానికి వెళ్ళిన పర్యాటకులపై దాడి చేసి కేవలం హిందువులు అన్న నెపంతో నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు ఉగ్రవాదుల స్థావరాలపై ఆర్మీ దాడులతో ధీటైన జవాబును ఇచ్చిందని నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి సభ్యులు అన్నారు.బుధవారం ఉదయం నార్కట్ పల్లి పరిరక్షణ సమితి ఆద్వర్యంలో భారత ఆర్మీ పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాల పై జరిపిన దాడులు ఆపరేషన్ సింధూరంకు మద్దతుగా నార్కట్‌పల్లి పట్టణంలోని నల్గొండ చౌరస్తా వద్ద



టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో మేడబోయిన శ్రీనివాస్, కన్నెబోయిన నర్సింహా,నడింపల్లి శ్రవణ్ కుమార్, మునుకుంట్ల గణేష్, నోముల నాగరాజు, గుడూరి అంజి రెడ్డి ,వడ్డెగోని రామలింగం, కురిమిళ్ల రఘురామ్మూర్తి ,కంచర్ల బాబు రావు ,మహేందర్ పనస ,పసునూరి సంపత్, ఉపేందర్, ఏర్పుల పరమేష్ ,పాలకూరి రమేష్ ,కొత్త మహేష్, బోడ ప్రవీణ్, లింగాల నవీన్ , పావనుగుండ్ల శివ ,ఇట్టబోయిన నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎత్తిపోతల పథకాన్ని వ్యతిరేకిస్తున్నాం

## వెల్లటూరు రైతుల డిమాండ్



మేళ్లచెరువు మే 7 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువు సమీపానగల వెల్లటూరు గ్రామంలో బుధవారం తహసిల్దార్ పోలేని జ్యోతి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ నూతన ఎత్తిపోతల పథకంలో 12 సర్వే నెం.లలో భూములు, ఇండ్లు, ప్లాట్లు కోల్పోతున్న నష్టపోతున్న రైతులకు తహసిల్దార్ స్వయంగా సమాచార నోటీస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా నష్టపోతున్న రైతులంతా నూతన ఎత్తిపోతల పథకంనకు తామంతా వ్యతిరేకిస్తున్నామని, పనులు ప్రారంభించవద్దని, నిలుపుదల చేయాలని ముక్తకంఠంతో డిమాండ్‌చేశారు. పులిచింతల ప్రాజెక్ట్ వల్ల తరతరాలుగా ఉంటున్న వెల్లటూరు గ్రామాన్ని వదిలిపెట్టాల్సి వచ్చిందని, పులిచింతలవల్ల చాలా నష్టపోయామని, గతంలో నిర్మిం చిన ఎత్తిపోతల పథకం వల్ల నష్టపోయామని, మరల ఇప్పుడు ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని, తమ బతుకులంతా న ష్టాల బతుకులయ్యాయని ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తూ తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండా శివారెడ్డి,కోటిరెడ్డి,నాగరాజు,గుర వయ్య,జాను,సుందర్‌రావు,శ్రీను,నాగిరెడ్డి,వీరస్వామి,సైదులుతోపాటు ఎత్తిపోతల పథకం వల్ల నష్టపోతున్న బాధితులంతా పాల్గొన్నారు.

## నర్సరీల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి



మేళ్లచెరువు మే 7 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండలస్థాయి ఉపాధి హామీ సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ మాట్లాడుతూ అన్ని గ్రామాల లో నర్స రీలను ప్రత్యేక శ్రద్ధతో పెంచాలని, నర్స రీలలో ఖాళీగా ఉన్న మొక్కల పెంపకం, బ్యాగుల్లో మునగ, ఈతవేసి పెంచాలని కోరారు. రాబోయే వనమహోత్స వం కార్యక్రమాల గురించి, స్వచ్ఛ భారత్ మిషన్‌లో వ్యక్తిగత ఇంకుడు గుంతల గురించి, కమ్యూనిటి ఇంకుడు గుంతల గురించి, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణము ల గురించి, ఉపాధి హామీ పనుల గురించి, రామాపురంలో మంజూరైన 191 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణముల గురించి, ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాల గురిం చి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఏపివో కన్నెకంటి శైలజ,ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్,అల్లుబెల్లి సందీప్‌రెడ్డి, కృష్ణవేణి,రాంబాబు, ఆకాశపు పవన్‌కుమార్,షేక్ మోసిన్,పందిళ్లపల్లి గురవారెడ్డి,కొత్త ఉపేందర్,కనిశెట్టి నాగేం ద్రబాబు,షేక్ రషీద్,బండి రామకృష్ణ,బాణోతు సునిత,కాంపాటి వెంకటేశ్వర్లు,దొంతగాని శ్యాం కుమార్,గోరుగంటి దీప్తి,చకె ౭ర రాజశేఖర్‌రెడ్డి, అని ౨ గ్రామాల కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్కా ఆధ్వర్యంలో ఫ్లెక్సీ ఆవిష్కరణ

మే 7 ప్రభాతవార్త రాజాపేట



మండలం కుర్రారం, బూరుగుపల్లి గ్రామ పంచాయతీ ల వద్ద, రాజాపేట టాస్క ఆధ్వర్యంలో బుధవారం వయోవృద్ధుల సంక్షేమ చట్టం, నియమావలి పై అవగాహన, కరపత్రముల పంపిణి, పోస్టర్ అతికించుట, గ్రామ కమిటీ ఏర్పాటు ఆవశ్య కత కార్యక్రమాలు జరిగాయి. . ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బూరుగు రమేష్,బూరుగు నర్సింహా రెడ్డి, పెంటపర్తి చంద్రా రెడ్డి,పోలోజు మాధవి, రామచంద్ర రెడ్డి, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి



హుజూర్‌నగర్‌టౌన్ మే 7 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని వాసవి కన్యక పరమేశ్వరి భవన్‌లో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా బుధవారం జయంతి కార్యక్రమం వా సవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్, ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీ రాణిలు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో అందరు సుఖసంతోషాలతో జీవించాలని, చక్కని పంటలు పండి పాడిపంట బాగుండాలని కోరు కుంటున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో వాసవి క్లబ్ ప్రధానకార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు,,వాసవి వనిత క్లబ్ లెజెండ్ ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవల్లిక హరీష్, కోశాధికారి కొండా లీల,ఆర్యవైశ్య సంఘం నాయకులు పొలిశెట్టి వెంకటేశ్వర్లు, మాశెట్టి అనంతరాములు,పొలిశెట్టి నర్సింహారావు,మట్టపల్లి వెంకటనారాయణ,గుండా శ్రీనివాసరావు,ఒరుగంటి మట్టయ్య,ఊరె వెంకయ్య,ఒరుగంటి నర్సింహారావు,స్వామి గోపి,సతీష్, చిరంజీవి,బూరుగ శ్రీను,ప్రవీణ్,చిల్లంచర్ల గీత ఆనంద్,చేపూరి పావని, సోమిశెట్టి స్రవంతి,భూపతి శృతి,ఆరేటి వెంకటలక్ష్మి,చల్లా నిత్యశ్రీ,సుభాషిణి,భూపతి వరలక్ష్మి,కృష్ణవేణి,పద్మ,భవాని,ఆద్య ,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి సైల్యూట్: నరేందర్‌రెడ్డి



చండూరు,7మే,ప్రభాతవార్త:

పాకిస్తాన్‌లోని తీవ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించిన భారత ఆర్మీకి సెల్యూట్ చేస్తున్నామని భారతీయ జనతాపార్టీ యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి అన్నారు.పహేల్గాంలో అమాయకులైన భారతదేశ పౌరులపై జరిగిన ఉగ్ర దాడిలో భారత మహిళల నుదిటిమీద సింధూరాన్ని చెడిపిన ఉగ్రవాదుల శిభిరాన్ని విధ్వంసం సృష్టించడమే ఆపరేషన్ సింధూర్ అని అన్నారు.తీవ్రవాద శిభిరాలను పూర్తిగా తుడిచిపెట్టే క్రమంలో వారికి మరింత బలం చేకూరాలని ప్రతి ఒక్కరం భారత సైన్యానికి అండగా ఉండాలన్నారు.ఆపరేషన్ సింధూర్ భారతదేశాన్ని సగౌరవంగా తలెత్తుకునేలా చేసిందన్నారు.పహేల్గాం ముష్కరుల దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని ,ఉగ్రవాదం అంతమయ్యేవరకు ఇది కొనసాగుతుందని,పాకిస్తాన్ ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని,ఉగ్రవాదులకు స్థావరాలను కల్పించడం మానివేయాలని,భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ మాటలతోకాదు చేతలతో సమాధానం చెప్తారని మరోసారి నిరూపితమయ్యిందన్నారు.పాకిస్తాన్ భూభాగంపై ఉన్న ఉగ్రవాదులను మట్టుబెట్టిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా శ్రీ పోతులూరి ఆరాధన వేడుకలు

చింతపల్లి,7మే,ప్రభాతవార్త:

మండలంలోని కుర్మపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన వేడుకలను ఘనంగా నిర్వహించారు. .పూజా కార్యక్రమం అనంతరం స్వామివారిని ఎంతోభక్తి శ్రద్ధలతో ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముంజంపల్లి విద్యాధర్‌చారి, అధ్యక్షులు ఆందోజు వీరాచారి,ఉపాధ్యక్షులు నల్లగినెల మల్లయ్యాచారి,సహాయ కార్యదర్శి కొల్లోజు వెంకటాచారి, ప్రచార కార్యదర్శులు దార్ల జంగయ్య చారి,ఆదిమూలం మహేష్‌కుమార్, పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు

కొండమల్లేపల్లి,7మే,ప్రభాతవార్త:

ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీమాత జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక సాగర్‌రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో ఆలయ కమిటీ,పట్టణ,మండల ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కొండమల్లేపల్లి మార్కెట్‌యార్డు కమీషన్ ఏజెంట్ల సహకారంతో అన్నదానం చేశారు.కార్యక్రమంలో సంఘం పట్టణాధ్యక్షుడు సముద్రాల

# హోటళ్ళ నిర్వహణ రాత్రి ll వరకే

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 7

మండలంలోని హోటల్ యజమానులు,కిరాణం జనరల్ స్టోర్స్,కూరగాయల షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీలు,చికెన్ సెంటర్లు మరీ ముఖ్యంగా నేషనల్ హైవే,స్టేట్ హైవే, నల్లగొండ రోడ్ కి ఇరువైపుల ఉన్న అన్ని హోటల్స్,ధాబాలకు షాపు యజమానులు ఇక మీదట రాత్రి 11 గంటలకి తమ తమ వ్యాపార సముదాయాలను మూసి వేయాలని నార్కట్‌పల్లి పోలీసులు సూచించారు.నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ ఈ మేరకు ఆయా వ్యాపార సముదాయాల యజమానులకు విజ్ఞప్తి చేశారు.పోలీసుల సూచనలను పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని వారు తెలిపారు.

# రంగస్థల నాటకాలకు విశేష ప్రతిస్పందన

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 7



సాంకేతికత ఎంత పెరిగినా నాటరంగానికి ప్రజల్లో ఇప్పటికీ ఎంతో అభిమానం ఉంది.అందుకు నిదర్శనమే నాటక ప్రదర్శనకు వచ్చిన విశేష స్పందన. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ శారదావిజయ నాట్యమండలి సురభి థియేటర్‌లో కాంతామతి నాటక ప్రదర్శనను ఏర్పాటు చేయగా గ్రామ ప్రముఖులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాటక ప్రదర్శనను ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా తిలకించారు.కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.కళాకారుల అభినయాన్ని అభినందించి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ప్రజల నుండి వచ్చిన స్పందను ముగ్ధులైన సంస్థ నిర్వాహకులు ఇటువంటి ప్రదర్శనలను మళ్ళీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# ఉత్సవాలకు పులకించిన వరుణుడు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 7



నార్కట్పల్లిలోని అమ్మల కోవల దేవాలయంలో ఆర్యవైశ్యుల కుల దైవం వాసవీ మాత జయంతి సందర్భంగా దేవాలయములో కొలువుదీరిన వాసవి మాతకు పంచామృతముతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు సత్యచక్ర శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.ఎంతో అద్భుతంగా వేదమంత్రోచ్ఛరణల మధ్య జరిగిన విశేష పూజలకు వరుణ దేవుడు కరుణించి కాసేపు వర్షాన్ని కురిపించడం మహాద్భుతమని సాక్షాత్తు పార్వతీ దేవి స్వరూపిని అయిన అమ్మ కరుణించి వర్షంతో భక్తులను పులకరింపజేసిందని ఆలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణ మరియు భక్తులు భక్తి భావంతో అమ్మవారిని కొలుచుకున్నారు. అమ్మ నీ మహిమలు అద్భుతం మహాద్భుతం నీ చల్లని దీవెనలు మా అందరి పైన ఉండాలని కోరుకుంటూ అమ్మవారిని స్తుతించారు.

# ఘనంగా వాసవీ మాత జయంతి ఉత్సవాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 7



ఆర్యవైశ్యుల కులదైవం వాసవీ మాత జయంతి ఉత్సవాలను నార్కట్‌పల్లి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక వాసవీ భవన్‌లో s మండల పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవీ మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారి విగ్రహానికి పంచామృతం, సుగంధ ద్రవ్యాలు, ప్రత్యేక అలంకారాల అనంతరం ఫలాభిషేకం,పుష్పాభిషేకం, కనకాభిషేకం నిర్వహించారు. అమ్మవారి ఈవిత చరిత్రను పారాయణం చేసి భక్తి భావంతో భజనలు నిర్వహించారు. అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమార్చనలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహసభ జిల్లా కమిటీ, మండల కమిటీ, పట్టణ కమిటీ, యువజన కమిటీ, మహిళా కమిటిల సభ్యులు, మండల గ్రామ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ధన రూపమేణా వస్తు రూపేణా దాతృత్వం అందించిన దాతలను ఘనంగా సన్మానించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# ఏపీ లింగోటం నూతన గౌడ సంఘం ఎన్నిక



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 7

మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామంలో బుధవారం నూతన గౌడ సంఘం ఎన్నికలు జరిగాయి. అబ్కారీ ఆఫీసర్ దశరథ సమక్షంలో తీర్మానం చేయగా ఆయన ఆదేశాల మేరకు అధ్యక్షునిగా పంతంగి జానయ్య గౌడ్, ఉపాధ్యక్షునిగా పంజాల శేఖర్ గౌడ్, కార్యదర్శి బంధారపు అజయ్ చంద్ర గౌడ్, కోశాధికారి పాలకూరి నరేష్ గౌడ్,డైరెక్టర్లుగా కొమ్మగోని నరేష్ గౌడ్, పంజాల ధనుంజయ గౌడ్, తండ బజార్ గౌడ్, పంతంగి రమేష్ గౌడ్,గంధముల రమేష్ గౌడ్‌లు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన వారందరికీ మీడియా సమావేశంలో నియామక పత్రాలను అందజేశారు అబ్కారీ ఆఫీసర్ దశరథ.

# గ్రామదేవతల గుళ్లకు దాతల విరాళాలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 7

నార్కట్పల్లిలో నాలుగు గ్రామ దేవతల గుళ్ళు శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి, శ్రీ శ్రీ శ్రీ మారమ్మ గుడి, శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ గుడి, శ్రీ శ్రీ శ్రీ కోట మైసమ్మ గుళ్ళు పునర్నిర్మాణము చివరిదశకు రాగా మరికొంత నిధుల కొరత ఉన్నందున, నిర్మాణపు పనుల బాధ్యత వహిస్తూ, గుళ్ళకు తన వంతు విరాళంగా మాజీ ఎంపీటీసీ, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య రెండు లక్షల రూపాయలు, గ్రామ ప్రముఖులు యానాల రామిరెడ్డి ఒక లక్ష రూపాయలు, కుమ్మర సంఘం పట్టణ అధ్యక్షులు రాధారపు యాదగిరి ఇరవై వేల రూపాయలు, కుమ్మర సంఘం మండల శాఖ ఉపాధ్యక్షులు రాధారపు దేవయ్య పదివేల రూపాయలు విరాళంగా అందించి గ్రామంలోని గుళ్ళ నిర్మాణాలకు తమ వంతు సహాయ సహకారాలను అందజేశారు.ఆలయాల నిర్మాణంలో చివరి దశకు చేరుకున్న సమయంలో నిధుల కొరను తీర్చేందుకు ముందుకు వచ్చిన వారికి గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలపై గ్రామస్థులకు అవగాహన



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 7

తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, నివారణ చర్యలపై పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు.నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ ఆదేశాల ప్రకారం నల్లగొండ సబ్ డివిజన్ ఎస్‌డిపిఒ శివ రాం రెడ్డి పర్యవేక్షణలో, నార్కెట్ పల్లి సిఐ నాగరాజు ఆధ్వర్యంలో నార్కెట్‌పల్లి ఎస్ఐ డి. క్రాంతి కుమార్ మరియు సిబ్బంది అందరూ కలిసి మండలంలోని చెరువుగట్టులో రోడ్ యాక్సిడెంట్స్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యకారామానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సిఐ కె.నాగరాజు మరియు ఎస్ఐ డి.క్రాంతికుమార్‌లు రోడ్ యాక్సిడెంట్స్ జరగడానికి దారితీసే కారణాలు మరియు నివారణ చర్యలు తెలుపుతు గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.పోలీసు కళా బృందము వారు కూడ వారి పాటల ద్వార యువతకి గ్రావజలకి అవగాహనా కల్పించారు.యల్లారెడ్డిగూడెం, చెర్వుగట్టు విలేజ్ పోలీస్ ఆఫీసర్ కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.